

పెద్ద శేష వాహనంపై మలయప్పస్వామి దర్శనం


Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

బుధవారం 06 నవంబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 139 పేజీలు 08 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# శాంతిభద్రతల రక్షణే కీలకం

❖గత పాలనలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం ❖ హోంమంత్రి వంగలపూడి అనిత

❖అనంతంలో ఘనంగా డీఎస్పీ పాసింగ్ అవుట్ పరేడ్



**అనంతపురం-సూర్య వాస్తవం**

రాష్ట్రంలో శాంతిభద్రతల రక్షణే కీలకంగా నిజాయితీ, నిబద్ధతతో పోలీసు సిబ్బంది విధులు నిర్వహించాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. అనంతపురం పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 12 మంది ప్రొబేషనరీ డిఎస్పిల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. హెూం మంత్రితో పాటు డిజిపి ద్వారకా తిరుమలరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రొబేషనరీ డిఎస్పిలకు దిశానిర్దేశం చేశారు. మంత్రి అనిత మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం మిగతా ఉద్యోగాల వంటిది కాదని, ఇందులో 24/7 విధుల్లో ఉండాల్సి ఉంటుందని, నిజాయితీ, నిష్పక్షపాతం, బాధితుల పట్ల సానుభూతి, విధుల పట్ల నిబద్ధత కలిగి ఉండాలన్నారు. పోలీసు శాఖకు అన్ని సౌకర్యాలూ కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గత ఐదేళ్లలో పోలీసుశాఖ నిర్వీర్యం అయ్యిందని విమర్శించారు. గ్రేహాండ్స్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చినప్పటికీ గత ప్రభుత్వం రూ.తొమ్మిది కోట్లకు యుసిసి ఇవ్వకపోవడం వల్ల రూ.200 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రస్తుత ప్రభుత్వం పోలీసు వ్యవస్థను పటిష్టం చేసే దిశగా అడుగులు ముందుకు వేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా మహిళలు,

- మిగతా 2లో..

రానున్న రెండు రోజుల్లో

## ఏపీలో వానలు



**అమరావతి-సూర్య వాస్తవం**

రానున్న రెండు రోజుల్లో ఏపీలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఆగేయ బంగాళాఖాతంలో ఉన్న ఉపరితల ఆవర్తనం మంగళవారం దక్షిణ మధ్య బంగాళాఖాతం, సగటు సముద్ర మట్టానికి 1.5 కిమీ ఎత్తులో విస్తరించి ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ క్రమంలో ఉత్తర కోస్తాంధ్ర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, దక్షిణ కోస్తాంధ్రా, రాయలసీమ ప్రాంతాల్లో మంగళ, బుధువారాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. రాబోయే రెండు రోజులులో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదు అయ్యే అవకాశం ఉంది. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలలో గురువారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. అలాగే దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమలో గురువారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన

- మిగతా 2లో..

జార్ఖండ్‌లో ఖనిజ సంపదను

## కొల్లగొట్టే కుట్ర



**రాంచీ-సూర్య వాస్తవం**

జార్ఖండ్‌లో ఖనిజ సంపదను దోచుకునేందుకు బిజెపి కుట్ర చేస్తోందని కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే పేర్కొన్నారు. మంగళవారం మండులో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడారు. గిరిజన ముఖ్యమంత్రి నుండి అధికారాన్ని లాక్కోవాలని కాషాయమూకలు యత్నిస్తున్నాయని, అందుకే రాష్ట్రంలో పోటీచేస్తున్న అభ్యర్థుల కంటే ఎక్కువమంది ఇతర ప్రాంతాల బిజెపి నేతలే అక్కడ పర్యటిస్తున్నారని అన్నారు. జార?ండ్‌లో నల్లబంగారం (బొగ్గు)పై బిజెపి కన్ను పడిందని, దాన్ని దోచుకునేందుకు చూస్తోందని తెలిపారు. ప్రజల బాగోగుల కంటే బొగ్గు దోపిడీపైనే బిజెపి నేతల దృష్టి ఉందని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎంత ప్రయత్నించినా హేమంత్ సోరెన్‌ను తొలగించే సాహసం

- మిగతా 2లో..

## 'సరస్వతి' భూములపై విచారణ చేపడతాం

● దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చ ● ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

**పిడుగురాళ్ల-సూర్య వాస్తవం**



ప్రజలకు, ప్రభుత్వానికి చెందిన భూములను లాక్కొని అవేదో తమ సొంత ఆస్తిలా జగన్ కుటుంబ సభ్యులు కోర్టుల్లో కొట్టుకుంటున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విమర్శించారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం వేమవరంలోని సరస్వతి పవర్ ప్లాంట్ భూములను స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావుతో కలిసి ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. సరస్వతి పవర్ ప్లాంట్ కోసం 2007-08లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతుల నుండి 1184 ఎకరాలతోపాటు చుక్కల భూమి 77 ఎకరాలు, అసైన్డ్ భూమి 24 ఎకరాలు తీసుకున్నారని తెలిపారు. సగానికిపైగా భూములు బెదిరించి లాక్కున్నవేనని, 400 ఎకరాల అటవీ భూమిని రెవెన్యూ భూములుగా మార్చి దోచుకున్నారని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరుపుతామన్నారు. సరస్వతి పవర్ ప్లాంట్ కింద ఎంత భూమి ఉంది, ఇందులో ఎలాంటి అవకతవకలు జరిగాయనే దానిపై విచారణ చేయాలని సంబంధిత ఆధికారులను ఆదేశించారు. చెరువులు, కుంటల కింద మరో 23.4 ఎకరాలను దోచుకున్నారని విమర్శించారు. ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టకపోగా ఆ భూములను అమ్ముకున్నారని, ప్రశ్నించిన రైతులపై బాంబులు, మారుణాయుధాలతో దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. సిమెంట్ ఫ్యాక్టరీ పేరుతో కృష్ణా నది నుండి 196 కోట్ల లీటర్ల నీరు వాడినట్లు చూపుతున్నారని, లేని ఫ్యాక్టరీకి నీటిని ఎలా ఉపయోగించారని ప్రశ్నించారు. ఈ విషయంపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తామన్నారు. సరస్వతి భూముల విషయంలో గతంలో ఈ ప్రాంతంలో రైతులపై అనేక దాడులు జరిగాయని, ఇకపై వారికి ఏ ఇబ్బంది కలిగినా జిల్లా ఎస్పిదే బాధ్యతని తెలిపారు.

11 నుంచి అసెంబ్లీ

## సమావేశాలు




**అమరావతి-సూర్య వాస్తవం**

రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఈ నెల 11న ఉదయం 10 గంటలకు ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు సోమవారం గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. సమావేశాలు 10 రోజులపాటు నిర్వహించే అవకాశం ఉందని సమాచారం. ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌తో పాటు పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన డ్రోన్ పాలసీ, కొత్త రేషన్‌కార్డులు, దీపం పథకం, పోలవరం, అమరావతి, తిరుపతి కల్తీ లడ్డూ, పెన్షన్ పెంపు, మెగా డిఎస్సి, నూతన టూరిజం పాలసీ, నూతన పారిశ్రామిక విధానం గురించి చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## దేశంలోనే అత్యుత్తమ డ్రోన్ పాలసీ

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అమరావతి-సూర్య వాస్తవం**

డ్రోన్ పాలసీ దేశంలోనే అత్యుత్తమమైనదిగా.. పరిశ్రమలకు రాష్ట్రం అత్యుత్తమ కేంద్రంగా ఉండేలా చూడాలని అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు. డ్రోన్ తయారీ రంగంలో పెట్టు బడులు పెట్టడానికి ముందుకు వచ్చే సంస్థలకు మంచి ప్రోత్సా హకాలు ఇవ్వడంతోపాటు ఈ రంగంలో భారీగా పెట్టుబడులు ఆకర్షించాలని సిఎం పేర్కొన్నారు. ఎపి డ్రోన్ కార్పొరేషన్ సంస్థ ఐదేళ్లలో చేపట్టాల్సిన లక్ష్యాలతో రూపొందించిన ఎపి డ్రోన్ పాలసీ 2024-29 ముసాయిదా పాలసీపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లును డ్రోన్ తయారీ పరిశ్రమలు నెలకొల్పేందుకు అనుకూలమైందిగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. డ్రోన్ల రంగంలో విస్తృతంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలిగేలా పాలసీలో విధాన రూపకల్పన ఉండాలన్నారు. డ్రోన్ తయారీ సేవల రంగానికి సంబంధించి రాష్ట్రంలో మంచి వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాజధాని అమరావతిని దేశంలోనే డ్రోన్ క్యాపిటల్ సిటీగా అభివృద్ధి చేయాలని సిఎం ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పనశాఖ మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## రానున్న రెండు రోజుల్లో
# ఏపీలో వానలు

(మొదటిపేజీ తరువాయి)
జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

## జార్ఖండ్‌లో ఖనిజ సంపదను
# కొల్లగొట్టే కుట్ర

(మొదటిపేజీ తరువాయి)
ఎవరూ చేయలేరని అన్నారు. ఇటీవల ప్రధాని చెబుతున్న అబద్ధాలకు అంతే లేకుండా పోతోందని, ఆయన అబద్ధాలకు అధిపతి అని విమర్శించారు. యువతకు ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మాట ఇంతవరకు నిలబెట్టుకోలేదని అన్నారు. బిజెపి ధనవంతుల సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తుందని, ఐదు శాతం మంది ధనవంతులు దేశ సంపదలో 60 శాతం కలిగి ఉండగా, 50 శాతం మంది పేదలు మూడు శాతం సంపద మాత్రమే కలిగి ఉన్నారని అన్నారు. ధనవంతులకు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేసిన మోడీ పేదలు, రైతులు, దళితులకు ఎటువంటి మాఫీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాలు ప్రచారం చేసే బిజెపికి కేంద్రంలో అధికారంలో కొనసాగే హక్కు లేదని, జార?ండ్ ప్రజలకు చెల్లించాల్సిన వేలకోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని ఖర్గే డిమాండు చేశారు. 81 స్థానాలు కలిగిన జార?ండ్ అసెంబ్లీకి నవంబర్ 13, నవంబర్ 20 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. అదే నెల 23న ఫలితాలు ప్రకటించనున్నారు.

## నవంబర్ 25 నుండి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ -సూర్య వాస్తవం:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 25 నుండి ప్రారంభమై డిసెంబర్ 20 వరకు కొనసాగుతాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం ప్రకటించారు. ఈ సమయంలో పార్లమెంట్ ఉభయసభలు (లోక్‌సభ మరియు రాజ్యసభ) సమావేశపరచాలనే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారని కిరణ్ రిజిజు ఎక్స్‌లో పేర్కొన్నారు.

## మురుగునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపడుతున్నాం
### - కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి-సూర్య వాస్తవం:** నగరంలో ఉత్పన్నమయ్యే మురుగునీరు డ్రెయినేజీ కాలువల ద్వారా సాఫీగా వెళ్లేలా అన్ని చర్యలు చేపడుతున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. మంగళవారం ఉదయం 14 వ డివిజన్ లోని ఎమ్మార్ పల్లి, మజ్జిగ కాలువ, బైరాగిపట్టేడ, కేశావయన గుంట ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణతో కలసి డ్రెయినేజీ కాలువలను పరిశీలించారు. అలాగే 15 వ ఫైనాన్స్ నిధులతో న్యూ బాలాజీ కలని, చింతలచెను, అన్నమయ్య మార్గ్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ప్రధాన మురుగు కాలువల్లో ఇప్పటికే మురుగు మట్టి, చెత్త తొలగించడం జరిగిందని అన్నారు. దీంతో మురుగు నీరు, వర్షపు నీరు రోడ్లపైకి రాకుండా సజావుగా వెళ్ళాయని అన్నారు. అదే విధంగా మిగిలిన కాలువల్లో చెత్త తొలగింపు పనులు చేపట్టాలని అన్నారు. అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. 15 వ ఆర్థిక నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.మహేష్, ఏసిపి బాలాజీ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.



# శాంతిభద్రతల రక్షణే కీలకం

(మొదటిపేజీ తరువాయి)
చిన్నారులపై అఘాయిత్యాలు జరిగితే ముఖ్యమంత్రే స్వయంగా ఆయా జిల్లాల ఎస్‌పిలతో మాట్లాడి అప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తున్నారంటే ఈ ప్రభుత్వానికి మహిళలు, చిన్నారుల రక్షణపై ఉన్న చిత్తశుద్ధి అవగతం అవుతోందన్నారు. శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాల్లో ప్రతిభ కనపరిచిన ప్రొబేషనరీ డిఎస్‌పిలకు పతకాలు, ట్రోఫీలను హోం మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పిటిసి ప్రిన్సిపల్, ఐజిపి వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర పోలీసు శాంతిభద్రతల విభాగం ఐజిపి సిహెచ్.శ్రీకాంత్, అనంతపురం రేంజ్ డిఐజి డాక్టర్ షిమోషి తదితరులు పాల్గొన్నారు.

**గత తప్పులను సరిదిద్దుతున్నాం : డిజిపి**

శాంతిభద్రతల రక్షణ విషయంలో గత ఐదేళ్లలో కొన్ని తప్పులు జరిగాయని, ప్రస్తుతం వాటిని సరిదిద్దడంపై దృష్టిపెట్టామని డిజిపి ద్వారకా తిరుమలరావు తెలిపారు. తాము రాజ్యాంగానికి కట్టుబడి పనిచేస్తామని, రాజకీయ ఒత్తిళ్లలో పనిచేయబోమని స్పష్టం చేశారు. ఓ పార్టీ కార్యాలయంపై దాడి జరిగినప్పటికీ బాధ్యతగా వ్యవహరించలేదని, ఈ ఘటనపై మూడేళ్ల తర్వాత చర్యలు తీసుకోవడం ఏమిటని కొందరు ప్రశ్నించడం సరికాదన్నారు. తప్పు జరిగితే 30 ఏళ్ల తర్వాత కూడా చర్యలు తీసుకోవచ్చని స్పష్టం చేశారు. కేరళలో తప్పు జరిగిన 20 ఏళ్ల తర్వాత ఓ ఐపిఎస్‌కు శిక్ష విధించారని తెలిపారు. ఫింగర్ ప్రింట్ టెక్నాలజీ ఉన్నప్పటికీ గత ప్రభుత్వం వినియోగించలేదన్నారు. మానవ హక్కులు, మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ఐజి సంజరుపై వచ్చిన ఆరోపణలపైనా విచారణ జరుగుతోందని చెప్పారు. ఆయనపై విచారణ నివేదిక జిఎడికి వెళ్లిన తర్వాత తమకు వస్తుందని తెలిపారు.



## పెద్ద శేష వాహనంపై
# మలయప్పస్వామి దర్శనం





**తిరుపతి-సూర్య వాస్తవం**

నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారు పెద్ద శేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటల నుండి స్వామి, అమ్మవార్లు తిరుమాడ వీధుల్లో దర్శనమివ్వగా పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. సర్పరాజైన ఆదిశేషువు జగన్నాథునికి నివాస భూమిగా, తల్పంగా, సింహాసనంగా స్వామివారికి విశేష సేవలందించినట్లు పురాణాలు చెబుతున్నాయి. శ్రీ వేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్య పూజలు అందుకుంటున్నాడు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరామునిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీవైకుంఠంలోని నిత్యసూరులలో ఆద్యుడు. ఈ విధంగా స్వామివారు దాసభక్తికి మారు రూపంగా నిలిచే తన ప్రియ భక్తుడైన శ్రీ ఆదిశేషుడిపై ఉభయ దేవేరులతో కలిసి ఊరేగుతూ భక్తులకు అభయమివ్వడమే కాకుండా శరణాగతి ప్రపత్తిని సాక్షాత్కరింపజేస్తున్నాడు. అందుకే స్వామివారు బ్రహ్మోత్సవ వాహన సేవలలో కూడా తొలి ప్రాధాన్యత ఆదిశేషునికే ఇచ్చాడు. కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామి, టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సివిఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, పేష్కార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల్లోకి వన్యప్రాణులు
# రాకుండా చర్యలు చేపడదాం
### - కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి-సూర్య వాస్తవం:** జనావాసాల్లోకి వన్యప్రాణులు రాకుండా చర్యలు చేపడతామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. కరకంబాడి మార్గంలోని బయోట్రిమ్, ఫారెస్ట్ నుండి వన్యప్రాణులు ఉపాధ్యాయ నగర్ లోనికి వస్తున్నాయని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో ప్రజలు కమిషనర్ కు తెలిపారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం స్టేట్ సిల్వికల్చరిస్ట్ నరేంద్రన్ తో కలసి కమిషనర్ బయోట్రిమ్, ఉపాధ్యాయనగర్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వన్యప్రాణులు జానావాసాల్లోకి వస్తున్నాయని ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు.

అవి రాకుండా తగు చర్యలు చేపడదామని అన్నారు. ఉపాధ్యాయ నగర్ వైపు ప్రహరీ గోడ నిర్మించాలని పరిశీలన చేస్తున్నామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఉపాధ్యాయ నగర్ రోడ్డు వెంబడి ఉన్న డ్రెయినేజీ కాలువలో చెత్త తీసి బయోట్రిం వైపు వేయడం, వర్షాలు వచ్చినప్పుడు డ్రెయినేజీ పొంగి బయో ట్రిమ్ లోకి వస్తున్నాయని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ను కోరారు. అలాగే బయో ట్రిమ్ నందు నివాసం ఉంటున్న వారి వద్ద ఉత్పన్నమయ్యే చెత్తను తీసుకెళ్ళే చర్యలు చేపట్టాలని కోరారు. డ్రైనేజీ కాలువలో చెత్తను, నివాసాల్లో ఉత్పన్నమయ్యే చెత్తను తరలించేందుకు ఫారెస్ట్ అధికారులతో చర్చించి ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయాలని హెల్త్ ఆఫీసర్ ను కమిషనర్ ఆదేశించారు. అలాగే బయో ట్రిమ్ లోకి కుక్కలు వెళ్లకుండా పట్టి స్టరిలైజ్ చేయిస్తామని కమిషనర్ తెలిపారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, అసిస్టెంట్ సిల్వికల్చరిస్ట్ పవన్ కుమార్, అసిస్టెంట్ కంజర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సోమ శేఖర్, తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

## 2047 కోసం పక్కా ప్లానింగ్

కేంద్రంలో మోదీ 3.0 ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలైంది. ఇప్పటికే అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్రం.. తాజాగా కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పలు రాష్ట్రాల్లో రోడ్డు, రైలు, పోర్టు కనెక్టివిటీ పెంపుకు నిర్ణయం తీసుకుంది. దాదాపు 60 వేల కిలో మీటర్ల మేర నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసింది. విజన్ - 2047 అమల్లో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్టుల్లో ఏపీతో పాటుగా తెలంగాణకు ప్రాధాన్యత దక్కింది. పలు నూతన ప్రాజెక్టులను ప్రకటించారుఇందులో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇస్తోంది.కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి ఐదు నెలలైంది. మోదీ 3.0 ప్రభుత్వం ఏర్పడింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును మోదీ సమం చేశారు. ఈ నేపథ్యంలో ఈసారి ప్రజల సమస్యలు, సదుపాయాలపై కేంద్రం దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా ఇప్పటికే బడ్జెట్‌లో అనేక వరాలు ప్రకటించింది. ఇందులో భాగంగా తాజాగా మౌలిక సదుపాయాల కల్పనపై ఫోకస్ పెట్టింది. పలు రాష్ట్రాల్లో రోడ్లు, రైలు, పోర్టు కనెక్టివిటీ పెంచాలని నిర్ణయించింది. దాదాపు 60 వేల కిలోమీటర్ల మేర నిర్మాణాలకు ప్రణాళిక సిద్ధం చేసింది. విజన్ 2047లో భాగంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులతో ఏపీతోపాటు తెలంగాణకు ప్రాధాన్యత దక్కింది.కేంద్రం తాజాగా ఖరారు చేసిన హైస్పీడ్ కారిడార్లలో ఏపీ?తెలంగాణ మీదుగా పలు ప్రాజెక్టులకు స్థానం కల్పించింది. రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానం చేసేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. రెండు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో రోడ్లను విస్తరించడంతోపాటు అంతర్గత రోడ్ల అనుసంధానానికి నిధులు కేటాయించింది. కేంద్రం ఖరారు చేసిన హై స్పీడ్ కారిడార్లలో ఏపీకి 9, తెలంగాణకు 6 ప్రాజెక్టులు దక్కాయి. వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేయనున్నారు. వీటిని రెండు దశల్లో పూర్తి చేయాలని కేంద్రం భావిస్తోంది.ఇక కేంద్ర హైస్పీడ్ ప్రాజెక్టులకు సంబంధించిన అంచాలపై కసరత్తు పూర్తి చేశారు. అయితే అధికారికంగా ఈ ప్రాజెక్టు రూట్ మ్యాప్‌తోపాటు భూ సేకరణపై నిర్ణయం తీసుకోనున్నారు. తాజా ప్రాజెక్టులక సంబంధించి రెండు సంస్థల నుంచి కేంద్రం నివేదికలు సేకరించింది. మొత్తంగా దాదాపు 60 వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుత అవసరాలతోపాటు భవిష్యత్ రద్దీకి అనుగుణంగా ప్రణాళికలపై కసరత్తు సాగుతోంది. 2047 లోగా వీటి నిర్మాణం పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో హైదరాబాద్ నుంచి రాయపూర్ వరకు హైస్పీడ్ కారిడార్ రానుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టులకు సంబంధించిన అంచనాల పైన కసరత్తు పూర్తి చేసారు. అయితే, అధికారికంగా ఈ ప్రాజెక్టుల రూట్ మ్యాప్ తో పాటుగా భూ సేకరణ పైన నిర్ణయం తీసుకోనున్నారు. తాజా ప్రాజెక్టులకు సంబంధించి రెండు సంస్థల నుంచి కేంద్రం నివేదికలు సేకరించింది. మొత్తం గా దాదాపు 60 వేల కిలో మీటర్ల రోడ్ల నిర్మాణం కు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుత అవసరాలతో పాటుగా భవిష్యత్ రద్దీకి అనుగుణంగా ప్రణాళికల పైన కసరత్తు కొనసాగుతోంది. 2047 లోగా వీటి నిర్మాణం పూర్తి చేయాలనేది కేంద్రం లక్ష్యంగా ఉంది. తెలంగాణ లో హైదరాబాద్ నుంచి రాయపూర్ వరకు హైస్పీడ్ కారిడార్ రానుంది. అదే విధంగా నాగపూర్ - హైదరాబాద్ ప్రతిపాదన మరొకటి. హైదరాబాద్- విశాఖపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధం చేసారు.అదేవిధంగా నాగపూర్ ? హైదరాబాద్ ప్రతిపాదన మరొకటి. హైదరాబాద్?విశాఖపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధం చేశారు.పోర్టు కనెక్టివిటీల్లో ఏపీకి ప్రాధాన్యం దక్కింది. అందులో హైదరాబాద్ ? బెంగళూరు ప్రతిపాదించిన మార్గం ఏపీలో 261 కి.మీ వరకు ఉంటుంది. ఖరగ్‌పూర్?కటక్?విశాఖపట్నం మార్గం ఒడిశా మీదుగా ఏపీ వరకు వస్తుంది. చౌటుప్పల్ ఎన్‌హెచ్?65 నుంచి విజయవాడ మీదుగా మచిలీపట్నం వరకు మరో ప్రతిపాదన సిద్ధమైంది. ఏపీ పరిధిలో 335 కిలోమీటర్ల మేర అతిపెద్ద హైస్పీడ్ కారిడార్ వైజాగ్? కాకినాడ? రామేశ్వరం? విజయవాడ? గుంటూరు?ఒంగోలు వరకు ఏర్పాట దిశగా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. కాకినాడ పోర్టునుంచి ఉప్పాడ బీచ్, నెల్లూరు సిటీ నుంచి కృష్ణపట్నం పోర్టు, గంగవరం పోర్టు నుంచి తంగలం, సూళ్లూరిపేట?మోమిడి వరకు రోడ్ల ఏర్పాటుకు ఆమోదం లభించే అవకాశం ఉంది.

## టీడీపీలో వక్ఫ్ బిల్లు రచ్చ

**కడప-సూర్య వాస్తవం**

కడప జిల్లాకు చెందిన నవాబ్ జాన్ అలియాస్ అమీర్ బాబు అనే టీడీపీ ?నేత ఢిల్లీలో జరిగిన ఓ ముస్లిం సంస్థ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లును తమ పార్టీ వ్యతిరేకిస్తుందని, సీఎం చంద్రబాబు సైతం దీనికి మద్దతు తెలపడం లేదని నవాబ్ జాన్ వ్యాఖ్యానించారు. వక్ఫ్ సవరణ బిల్లును తీసుకురావడానికి అనుమతించబోమని తెలిపారు. చంద్రబాబు నాయుడు సెక్యులర్ మైండ్ ఉన్న వ్యక్తి అని, ఆయన హిందువులను, ముస్లింలను ఒకే కోణంలో చూస్తారన్నారు. నవాబ్ జాన్ మాటలు నేషనల్ మీడియాలో హైలెట్ అయ్యాయి. టీడీపీ తరపున వకాల్తా పుచ్చుని వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకం అంటూ కీలక ప్రకటన చేసిన నవాబ్ జాన్ ఎవరో చాలా మందికి ముందుగా తెలియలేదు. అసలు తెలుగుదేశం పార్టీలో అలాంటి పేరుతో ఎవరూ ప్రముఖ నేత లేదు. కనీసం ఓ మాదిరి నేత కూడా లేరు. కానీ జాతీయ మీడియాలో ఆయన పేరుతో టీడీపీ విధాన నిర్ణయం అంటూ ప్రచారం కావడంతో ఆయన పేరు హైలెట్ అయింది. అయితే ఈ నవాబ్ జాన్ ను కడపలో అందరూ అమీర్ బాబు అని పిలుస్తారు. టీడీపీ తరపున ఒక్క సారి కడప అసెంబ్లీకి పోటీ చేశారు. ప్రస్తుతానికి టీడీపీ నుంచి ఆయనకు ఎలాంటి పదవి లేదు. నవాబ్ జాన్ అలియాస్ అమీర్ బాబుకు తెలుగుదేశం పార్టీలో ప్రస్తుతానికి ఎలాంటి పదవి లేదు. మైనార్టీ సెల్‌లోనూ ఆయన కీలకంగా లే?రు. గత ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో కూడా పాల్గొనలేదని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడు హఠాత్తుగా ఢిల్లీకి వెళ్లి ముస్లిం మత సమావేశంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ విధాన నిర్ణయం గురించి ప్రకటించడంతో అందరూ ఆశ్చర్యపోయారు. తెలుగుదేశం పార్టీ మాత్రం ఈ అంశంపై.. నవాబ్ జాన్ ప్రకటనపై ఇంకా ఎలాంటి స్పందన వ్యక్తం చేయలేదు. వక్ఫ్ బిల్లును టీడీపీ వ్యతిరేకిస్తున్నట్లుగా ఇప్పటి వరకూ ఒక్క సారి కూడా ప్రకటన చేయలేదు. వక్ఫ్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టినప్పుడు అందులో ప్రతిపాదించిన నలభై సవరణల విషయంలో కూడా ఎలాంటి అభ్యంతాలు వ్యక్తం చేయలేదు. వక్ఫ్ బిల్లుకు టీడీపీ సానుకూలంగానే ఉందన్న సంకేతాలు వచ్చాయి. అయితే ఆ బిల్లును విపక్ష పార్టీల డిమాండ్‌తో జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. ప్రస్తుతం అది జేపీసీ దగ్గర ఉంది. తాము వ్యతరేకిస్తామని టీడీపీ కనీసం ఎలాంటి సంకేతాలు పంపలేదని అనుకోవచ్చు. ఎన్డీఏ 3.0లో టీడీపీ ప్రభుత్వం కీలకంగా ఉంది. ఓ రకంగా నిర్ణయాత్మక పాత్ర పోషిస్తోంది. అందుకే టీడీపీ ఎప్పుడూ ఎన్డీఏ నిర్ణయాలను వ్యతేరిస్తున్నట్లుగా ఎలాంటి ప్రకటనలు చేయడం లేదు. మోదీ తీసుకుంటునన నిర్ణయాలను చంద్రబాబు సమర్థిస్తున్నారు. అందుకే అమీర్ బాబు అలియాస్ నవాబ్ జాన్ ప్రకటనకు అంత విలువ లేదని టీడీపీ వర్గాలంటున్నాయి.ఎ

# కర్నూలు జిల్లాపై జగన్ దృష్టి

**కర్నూలు-సూర్య వాస్తవం**



ఏపీలో 2024 ఎన్నికలు వైసీపీ కొంపముంచాయి. 2019 ఎన్నికల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 14 నియోజకవర్గాలని వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. ఈసారి మాత్రం ఎన్డీఏ కూటమి 12 స్థానాలలో విజయం సాధిస్తే.. ఫ్యాన్ పార్టీ రెండు స్థానాలకే చతికిలపడింది. వై నాట్ 175 టార్గెట్ తో ఎన్నికల బరిలో నిలిచిన వైసీపీ.. ఊపదంపుడు ఉపన్యాసాలకే పరిమితమైందనే విమర్శలు వస్తున్నాయి. రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో క్లీన్ స్వీప్ చేస్తున్నామంటూ లీడర్లు తెగ చెప్పుకొచ్చారు. కానీ ఊహించని రీతిలో ప్రజల తీర్పుతో కంచుకోటలన్నీ బద్దలు అవ్వడంతో ఏం చేయాలో తెలియని అయోమయంలో పడ్డారట పార్టీ అధినేత. నాయకులంతా వరుసగా పార్టీకి గుడ్ బై చెప్తున్న తరుణంలో.. కార్యకర్తలను అయినా కాపాడుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారట.



వైసీపీ లీడర్లు అంతా వలసల బాట పడుతున్న తరుణంలో.. డిఫెన్స్ లో పడ్డారట జగన్. కార్యకర్తలను అయినా కాపాడుకునేందుకు ఫోకస్ పెట్టారట. అందుకోసమే రీసెంట్ గా ఉమ్మడి జిల్లాల వారీగా ఇంచార్జ్ లను ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ఇంచార్జ్ లు పర్యటించి పార్టీని బలోపేతం చేసే దిశగా పనిచేయాలని ఆదేశించారట. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని వర్గాల కమిటీలు నియమించాలని సూచించారట. పార్టీ క్యాడర్లో ఎలాంటి అసంతృప్తి కలగాకుండా.. కాపాడుకోవాలని చెప్పారట జగన్. ముఖ్యంగా ఉమ్మడి కర్నూలు జిల్లాపై మాజీ సీఎం జగన్ స్పెషల్ ఫోకస్ పెట్టారట.గతంలో కర్నూలు వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా బివై రామయ్య బాధ్యతలు నిర్వహించారు. అయితే ఇటీవల అధిష్టానం ప్రకటించిన నూతన జిల్లా అధ్యక్షునిగా ఎస్వీ మోహన్ రెడ్డిని నియమించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎస్వీ అంటే ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. సీనియర్ పొలిటీషియన్ గా గుర్తింపు ఉండటంతో.. ఇప్పుడు కర్నూలు జిల్లాలో ఉండే ఏడు నియోజకవర్గాలను ఫోకస్ చేయాలని పార్టీ అధిష్టానం సూచించడంతో ఆ పనిలో ఎస్వీ మోహన్ రెడ్డి నిమగ్నమయ్యారట.ఎస్వీ మోహన్ రెడ్డి తండ్రి ఎస్వీ సుబ్బా రెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లాలో సీనియర్ పొలిటిషియన్ గా ఉంటూ మాజీ మంత్రిగా చేశారు. తన తండ్రి జాడలో నడుస్తూ మోహన్ రెడ్డి కూడా తనదైన స్టైల్ లో కర్నూల్ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేశారు. 2011లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్రకు ఎస్వీ మోహన్ రెడ్డి మద్దతుగా నిలిచారు. నాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఆయన.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి జగన్ కు మద్దతుగా నిలిచారు. 2014 సంవత్సరంలో వైసీపీ కర్నూల్ సిటీ సీటు కేటాయించగా.. టీడీపీ అభ్యర్థి టీజీ వెంకటేష్ పై విజయం సాధించారు. 2014లో వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో.. 2016లో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. అయితే 2019 ఎన్నికలలో కర్నూలు ఎమ్మెల్యేగా టీడీపీ.. మోహన్ రెడ్డికి సీటు కేటాయించకపోవడంతో మళ్లీ వైసీపీ గూటికి చేరుకున్నారు.2019 ఎన్నికల్లో కర్నూలులో మరో బలమైన నేత హాఫీజ్ ఖాన్ కు సీటు కేటాయించడంతో.. ఎస్వీ మోహన్ రెడ్డి ఆయన విజయం కశవం కృషి చేశారు. గతంలో చిన్నపాటి గ్రూప్ తగాదాల వల్ల హాఫీజ్, ఎస్వీ మోహన్ రెడ్డి మధ్య కొంత డిస్టెన్స్ వచ్చిందట. ఎవరి క్యాడర్ వారిది అన్నది అన్నట్లుగా వ్యవహరించడంతో.. పార్టీ అధిష్ఠానం 2024 ఎన్నికల్లో నూతన అభ్యర్థి ఇంతియాజ్ కి అవకాశం ఇచ్చింది. దాంతో ఎస్వీ వర్గం, హాఫీజ్ ఖాన్ వర్గం.. జగన్ ఆదేశాలతో ఇంతియాజ్ కి సపోర్ట్ చేశారని అంటుంటారు. అయితే కర్నూల్ నగరంలో రెండు రూపాయల డాక్టర్గా పేరుగాంచారు ఇస్మాయిల్. ఆయన వారసులైన ఐఏఎస్ అధికారి ఇంతియాజ్ ను రంగంలోకి దించినప్పటికి.. ఓటమి పాలవ్వడంతో.. ముగ్గురు నాయకులు ఏం చేయాలో తెలియక షాక్ కి గురయ్యారట.కర్నూలు వైసీపీలో బలమైన పార్టీ కేడర్ ఉన్నప్పటికీ.. టీజీ భరత్ గెలుపొందడంతో ఈసారి ప్రత్యేక దృష్టి పెట్టారట.

అందుకే మళ్లీ అధ్యక్షుడుగా ఎస్వీ మోహన్ రెడ్డికి పగ్గాలు ఇవ్వటంతో పార్టీ నూతన ఉత్సాహంతో పుంజుకుంటుందని భావిస్తుందట. నాయకులంతా ఏకతాటి పైకి వచ్చి పనిచేయాలని జగన్ సూచించారట. అలానే కూటమి ప్రభుత్వం హామీల అమలు, పాలనా వ్యవహారాలపై ఫోకస్ పెట్టి విమర్శలు గుప్పించేలా ఉండాలని ఆదేశాలు ఇస్తున్నారట. మరోవైపు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గ్రామీణ స్థాయి నుంచి కమిటీలు నియమించి.. పార్టీని బలోపేతం చేసే పనిలో పడ్డారట. ఈ వ్యూహాలతో అయినా జగన్ పార్టీ క్యాడర్ ని కాపాడుకోగలుగుతారా ? నేయకులు ఏకతాటి పైకి పని చేయగలుగుతారా ? గత వైఫ్యల్యాలను ఎలా అధిగమిస్తారు ? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వైసీపీ అధినేత జగన్ వ్యూహాలు ఫలిస్తాయో లేదో మరి చూడాలి.

# రుషికొండ భవనాలపై ప్రజల సలహాలు

**విశాఖపట్టణం-సూర్య వాస్తవం**

విశాఖ పర్యటనలో రుషికొండ కట్టడాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు..విలాసాల కోసం పర్యావరణాన్ని విధ్వంసం చేసి ప్యాలెస్ కట్టుకున్నారని మండిపడ్డారు. రాజులు, చక్రవర్తులు కూడా ఇలాంటి భవనాలు నిర్మించుకోలేదన్న ముఖ్యమంత్రి?వందల కోట్ల ప్రజాధనంతో వ్యక్తిగత విలాసాల కోసం కట్టిన ఈ భవనాలను ఎలా ఉపయోగించుకోవాలో ఆలోచిస్తున్నామన్నారు. ఈ మేరకు సలహాలు-సూచనలను ఇవ్వాలంటూ ప్రజలకు సూచించారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.500 కోట్లు ఖర్చు చేసి రుషికొండపై ఏడు బ్లాక్‌ల్లో భవనాలు నిర్మించారు. అయితే జగన్ ప్రభుత్వం ఓటమి పాలవడంతో..ఈ భారీ భవనాలు చర్చనీయాంశమయ్యాయి. గత నాలుగు నెలలుగా ఇక్కడి భవనాలు, ఉద్యానవనాల నిర్వహణ, విద్యుత్ వినియోగం కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేస్తోంది ప్రభుత్వం. దీంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుండడంతో.. దీనిపై ఒక నిర్ణయానికి రావాలని భావిస్తోంది ఏపీ ప్రభుత్వం.మరోవైపు రుషికొండ భవనాలను ఏపీ రాష్ట్ర మ్యూజియంగా మార్చాలంటోంది..బుద్దిస్ట్ మాన్యుమెంట్స్ ప్రొటక్షన్ కమిటీ. ఉత్తరాంధ్రలో లభించిన బౌద్ధ అవశేషాలను భవనాల్లో ప్రదర్శనకు ఉంచాలని చెబుతోంది. జాతీయ-అంతర్జాతీయ సెమినార్ల కోసం పరిశోధకులకు కావలసిన సాంకేతిక సౌకర్యాలు కల్పించేలా భవవాలను వాడుకోవాలని ప్రభుత్వానికి ఆ సంస్థ సూచిస్తోంది.గతంలో ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం కోసం రుషికొండలో భవనాలను నిర్మించినట్టు ప్రచారం జరిగింది. అయితే జగన్ ప్రభుత్వం ఓటమిపాలవడంతో.. ఇప్పుడు వాటిని కూటమి సర్కార్ ఎలా ఉపయోగించుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు రుషికొండలో భవనాలను చూసి ఆశ్చర్యపోతున్న చంద్రబాబు.. అమరావతిలో అలాంటి భవనాలు ఎందుకు కట్టలేకపోయారని ప్రశ్నిస్తోంది..వైసీపీ. రుషికొండలో నిర్మించిన అద్భుతమైన కట్టడాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆ పార్టీ మండిపడుతోంది.నిర్వహణపరంగా చూస్తే రుషికొండ భవనాలు ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో.. ఈ భవనాలను ఏం చేయాలి? ఏ విధంగా ఉపయోగించాలి? అనే విషయాలపై ప్రభుత్వం ప్రస్తుతం దృష్టిపెట్టింది. మరోవైపు భవనంపై వివిధ సంఘాలు పలు సూచనలను ప్రభుత్వం ముందు ఉంచుతున్నాయి. మరి దీనిపై కూటమి సర్కారు ఏ విధంగా ముందుకు వెళ్తుందో చూడాలి

### 6 నెలల నుంచి నిరుపయోగం



ఈ ప్యాలెస్‌ల కంటే ముందు.. ఈ రిషికొండపై హరిత రిసార్ట్స్ ఉండేది.

ప్రభుత్వానికి లక్షల్లో ఆదాయం తెచ్చిపెడుతున్న రిసార్ట్స్‌ని కూల్చేసి.. కొండను తొలిచి.. 22 ఎకరాలను చదును చేసి.. ఈ భారీ నిర్మాణాలను చేపట్టారు. ఈ ప్యాలెస్ కోసం టూరిజం శాఖకు చెందిన కాటేజీలను కూల్చడమే కాదు.. దీనికి పర్యావరణ అనుమతులు కూడా తీసుకోలేదని వాదనలు ఉన్నాయి. నాలుగున్నర ఎకరాల్లో భారీ భవనాలు నిర్మించారు. ఐదు ఎకరాల్లో వందలాది మొక్కలతో.. ల్యాండ్ స్కేపింగ్, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టారు. ఈ నిర్మాణాలు జరుగుతున్న సమయంలో.. సెవెన్ స్టార్ హోటల్, కన్వెన్షన్ సెంటర్, కాటేజీలు నిర్మిస్తున్నామని మభ్య పెట్టారు. కానీ.. ఐదు బ్లాకుల్లో బెడ్ రూంలు, డైనింగ్, లివింగ్ రూమ్స్, మీటింగ్ హాల్స్ నిర్మించారు. రాజభవనంలా.. విశాలంగా, విలాసవంతంగా ఈ ప్యాలెస్‌లను తీర్చిదిద్దారు. మాయాబజార్ సినిమాలోని మయసభను తలపిచేలా పెద్దపెద్ద గదులు, హాల్స్, ఫర్నీచర్‌తో నింపేశారు. పైగా.. ప్రతి నెలా లక్షల రూపాయలు మెయింటెనెన్స్ కోసం ఖర్చవుతుండటం.. అదనపు భారంగా మారింది. ఇప్పటివరకు ఒక్క విద్యుత్ శాఖకే.. 85 లక్షల కరెంటు బిల్లులు చెల్లించారట. దీనికితోడు.. గార్డెన్ మెయింటెనెన్స్, ఈ ప్యాలెస్‌కు సెక్యూరిటీ, రోజూ పనిచేసే సిబ్బందికి జీతాలు.. ఇలా నెలకు లక్షల్లో చెల్లించాల్సి వస్తోందని చెబుతున్నారు.ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ ప్రాజెక్టులు కోసం 400కోట్లు ఖర్చు పెట్టలేదు కానీ రుషికొండ కోసం 420 కోట్లు పెట్టారన్నారు. ప్రజా కోర్టులో రుషికొండలో జరిగిన నేరంపై చర్చ జరగాలన్నారు. ఇక్కడ విలాసవంతమైన భవనాలు చూసి మైండ్ బ్లాంక్ అయిందన్నారు. పర్యాటక శాఖకు కూడా రుషికొండ కాస్ట్లీ ఎఫైర్ అయ్యిందన్నారు. రుషికొండ కోసం ప్రజాస్వామ్యం భారీ మూల్యం చెల్లించిందన్నారు. రుషికొండ చర్చ అవసరం లేదు శిక్ష మిగిలిందన్నారు.ఈ వ్యవహారంలోనే సర్వత్రా విమర్శలు రావడంతో పర్యాటక భవనాలని తొలుత ప్రచారం చేసిన వైసీపీ నేతలు తర్వాత పరిపాలన భవనాలని ప్లేట్ మార్చేశారు. కానీ ఇప్పటికీ కూడా వైసీపీ నేతలు ఈ భవనాల వ్యవహారంలో మాట్లాడుతున్న వ్యాఖ్యలు ప్రజలను సైతం అయోమయనికి గురి చేస్తున్నాయి. రుషికొండలో జగన్మోహన్ రెడ్డి నిర్మించిన భవనాలు చూసి చంద్రబాబు ఆశ్చర్య పోతున్నారని ఆయన సెటైర్లు వేశారు. ఇలాంటి భవనాలు అమరావతిలో తామెందుకు కట్టలేకపోయామో అని చంద్రబాబు ఆలోచించాలని అన్నారు అంబటి.రిషికొండ ప్యాలెస్‌కు సంబంధించి కూటమి నేతలు.. ప్రజాధనాన్ని వృధా చేశారని.. ఆ భావనలను సొంత అవసరాల కోసం మాజీ సీఎం నిర్మించారని చెబుతున్నారు. మరోవైపు వైసీపీ నేతలు మాత్రం రుషికొండలో ఉన్నవి ప్రభుత్వ భవనాలే. ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులు అంటూ వ్యాఖ్యానిస్తున్నారు. విశాఖపట్నానికి గత ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యం దృష్టిలో ఉంచుకుని ఈ భవనాలను నిర్మించారని చెబుతున్నారు. వాటిని ఎలా వినియోగించుకోవాలన్నది ప్రభుత్వం ఇష్టమంటున్నారు. ఇరు వర్గాల వైఖరి ఎలా ఉన్నప్పటికీ భారీ మొత్తంతో నిర్మించిన భవనాలు నిరుపయోగంగా ఉండడం పట్ల ప్రజలు సైతం పెదవి విరుస్తున్నారు.ం

# కార్తీక మాసం విశిష్టత

ప్రొద్దుటూరు – సూర్య వాస్తవం: స్నాన, దాన, జపాలు, పూజలు, ఉపవాస వ్రతాలు, దీపాలు వెలిగించడం, వనభోజనాలు వంటి వాటిని చేయడం వల్ల జన్మజన్మల పాపాలను ప్రక్షాళన చేసి అనంతమైన పుణ్యఫలాలను ప్రసాదించే మహిమాన్వితమైన మాసం "కార్తీకమాసం'. చాంద్రమానం ప్రకారం కార్తీకమాసం ఎనిమిదవది. శరదృతువులో రెండవ మాసం. ఈ మాసంలోని పూర్ణిమనాడు చంద్రుడు కృత్తికా నక్షత్ర సమీపంలో సంచరిస్తూ ఉండడం వల్ల ఈ మాసానికి "కార్తీకమాసం" అని పేరు వచ్చింది.



"న కార్తీక నమో మాసః న దేవం కేశవాత్పరం!
నచవేద సమం శాస్త్రం న తీర్థం గంగాయాస్థమమ్" అని స్కంద పురాణంలో పేర్కొనబడింది. అంటే "కార్తీకమాసానికి సమానమైన మాసము లేదు. శ్రీమహావిష్ణువుకు సమానమైన దేవుడు లేడు. వేదముతో సమానమైన శాస్త్రము లేదు గంగతో సమానమైన తీర్థము లేదు." అని అర్థం.

**శివునికి ప్రీతిపాత్రమైన మాసం:** శివునికి ప్రీతిపాత్రమైన మాసం కార్తీక మాసం. ప్రతి ఏటా దీపావళి వెళ్ళిన మరుసటి రోజు నుంచి అతి పవిత్రమైన కార్తీక మాసం ప్రారంభ మవుతుంది. ఈ మాసంలో భక్తులంతా నిత్యం భోళాశంకరుని నామాన్ని స్మరిస్తూ ఉంటారు. పురాణ కాలంనుంచీ ఈ మాసం ఓ ప్రత్యేకతను సంతరించుకుంది. హరిహరాదులకు ప్రీతిపాత్రమైన ఈ మాసంలో భక్తకోటి యావత్తూ కఠిన నిష్ఠతో చేపట్టే నోములకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ మాసంలో పాఢ్యమి, చవితి, పౌర్ణమి, చతుర్దశి, ఏకాదశి, ద్వాదశి తిథుల్లో శివపార్వతుల అనుగ్రహం కోసం మహిళలు పూజలు చేస్తుంటారు.

**హరిహరాదులకు ప్రీతికరం:** కార్తీక మాసం మన భారతీయ సంస్కృతిలో కార్తీకమాసం వచ్చింది అంటే ఆ నెల రోజులు పండుగదినాలే! అందులోను కార్తీకమాసం ఈశ్వరారాధనకు చాలా ముఖ్యమైనది. దేశం నలుమూలలా ఉన్న వివిధ ఆలయాలలో రుద్రాభిషేకాలు, రుద్రపూజ, లక్ష బిల్వదళాలతో పూజలు, అమ్మవారికి లక్షకుంకుమార్చనలు, విశేషంగా జరుపుతూ ఉంటారు. అలా విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు ప్రసన్నుడై కొంగుబంగారంలా సంతోషం కలిగిస్తాడు. కాబట్టి ఆ స్వామికి "ఆశుతోషుడు" అనే బిరుదు వచ్చింది.

"హరిః ఓం నమస్తే అస్తు భగవన్విశ్వేశ్వరాయ మహాదేవాయ త్ర్యంబకాయ
త్రిపురాంతకాయ త్రికాలాగ్నికాలాయ కాలాగ్ని రుద్రాయ నీలకంఠాయ
మృత్యుంజయాయ సర్వేశ్వరాయ సదాశివాయ శ్రీమన్మహాదేవాయ నమః"

ప్రతి ఈశ్వరాలయంలో ఆ రుద్ర నమకం మంత్రభాగం మారుమోగిపోతూ, ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. హిందువుల గృహాలలో "ఆదిత్యమంబికా విష్ణుగణనాథం మహేశ్వరం" అనే పంచాయతన దేవతలను విశేషంగా ఆరాధిస్తారు. ఈ కార్తీకమాస మహత్యం గురించి పూర్వం నైమిశారణ్య ఆశ్రమములో శౌనకాది మహామునులు అందరికీ సూతమహాముని ఎన్నో విష్ణు భక్తుల చరిత్రలు, విష్ణు మహిమలను వినిపించే సమయంలో, "ఓ సూతముని శ్రేష్ఠా! కలియుగంలో ప్రజలు సంసార సాగరమునుండి తరింపలేక, అరిషడ్వర్గాలకు దాసులై, సుఖంగా మోక్షమార్గం తెలియక ఎన్నో ఈతిబాధలు అనుభవిస్తున్న ఈ మానవులకు ధర్మాలన్నింటిలో ఉత్తమ ధర్మమేది? దేవతలు అందరిలోనూ ముక్తి నొసంగు ఉత్తమ దైవమెవరు? మానవునికి ఆవరించియున్న ఈ అజ్ఞానాన్ని రూపుమాపి పుణ్యఫలం యిచ్చే కార్యమేది? ప్రతిక్షణం మృత్యువు వల్ల వెంబడించబడే ఈ మానవులకు మోక్షము కలిగించు చక్కని ఉపాయము చెప్పు"మని కోరారు.

ఆ ప్రశ్నలను విన్న సూతముని, "ఓ ముని పుంగవులారా! క్షణికమైన సుఖభోగాల కోసం పరితపించుతూ, మందబుద్ధులు అవుతున్న మానవులకు "ఈ కార్తీకమాస వ్రతము"
హరిహరాదులకు అత్యంత ప్రీతికరమైంది. దీనిని ఆచరించటం వల్ల సకల పాపాలు హరింపబడి మరు జన్మలేక పరంధామము పొందగలరు. పుణ్యాత్ములకు మాత్రమే ఈ కార్తీకమాస వ్రతమాచరించాలని కోరికను కలుగచేస్తాడు ఆ పరమాత్మ! దుష్టులకు, దుర్మార్గులకు వారి కర్మలు పరిపక్వమయ్యేవరకు ఏవగింపు కలిగిస్తాడు.

**విశిష్ట రోజులు:** ఈ మాసంలో వచ్చే సోమవారాలు చవితి, ఏకాదశి, ద్వాదశి, పౌర్ణమి, అత్యంత పుణ్యప్రదమైనవి. నెల అంతా సాధ్యపడని భక్తులు కనీసం ఆయా రోజులలో పవిత్రపుణ్య నదీ స్నానం ఆచరించి, ఉపవాస దీక్షలు చేస్తూ మహాన్యాస పూర్వక మహా రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చనలు, లక్ష కుంకుమార్చనలు, లలిత, విష్ణు సహస్రనామ పారాయణాలు, ప్రతి నిత్యం ఉభయ సంధ్యలలో దీపారాధన చేసేవారికి విశేష పుణ్య ఫలం లభిస్తుంది. ఈ కార్తీకమాసం ముప్పై రోజులు ఆచరించిన వారికి అనంతకోటి పుణ్యఫలం లభిస్తుందని చెప్పబడింది.

**ఇందులో అత్యంత మహిమాన్వితమైన కాలం ప్రదోషకాలం:** సూర్యాస్తమయం అయ్యాక మూడు గడియలు (ఒక గంట) ప్రదోషోరజనీముఖమ్. రాత్రికి ఆరంభకాలమే ఈ ప్రదోష సమయం. ఇలా ప్రతి నిత్యం వచ్చే ప్రదోషాన్ని నిత్య ప్రదోషంగా చెప్తారు. ఈ ప్రదోషం నాలుగు విధాలుగా మహాత్ములు వివరిస్తూ ఉంటారు. 1. నిత్య ప్రదోషం. 2. పక్ష ప్రదోషం 3. మాస ప్రదోషం 4. మహాప్రదోషం అని చెప్తారు. కొందరు నిష్టాపరులు ఈ కార్తీకమాసమంతా పుణ్యనదీస్నానం ఆచరిస్తూ ప్రతి నిత్యం హరిహరాదులను పూజిస్తూ పగలు అపక్వాహారం అంటే వండని ఆహారం. పాలు, పండ్లు స్వీకరించి సాయంత్రం భక్తితో కార్తీక దీపారాధనలు, పూజలు చేసి, నివేదించిన అన్నాన్ని రాత్రి భుజిస్తూ ఉంటారు. ఇలా ఈ కార్తీక వ్రతాన్ని నిత్యం ఆచరిస్తారు.ఇక ప్రదోషకాలంలో పరమేశ్వరుడు ఏక కాలంలో రెండు రూపాల్ని ప్రదర్శిస్తూ ఎడమ భాగాన పార్వతి, రెండవ భాగంలో పరమేశ్వరరూపంగా "అర్ధనారీశ్వ రుడుగా" దర్శనమిచ్చే కాలం ఈ ప్రదోషకాలం అని చెప్పబడినది. ఆ ప్రదోష సమయాల్లో ఆ తల్లి "అధ్యక్షురాలు"గా అధిరోహించి యుండగా! పరమేశ్వరుడు పరవశించి తాండవం చేస్తూ ఉంటాడు. ఆ నృత్యాన్ని దర్శించటానికి దేవతలందరూ అక్కడ కొలువుతీరి ఉంటారుట! ఆ సమయంలో ఆ తాండవ నృత్యానికి అనుగుణంగా సరస్వతి దేవి వీణవాయిస్తూ ఉంటే బ్రహ్మ తాళం వేస్తాడట. శ్రీ మహాలక్ష్మీ గానం చేస్తూ ఉంటే! శ్రీ హరి మృదంగం వాయిస్తాడుట. ఇంద్రుడు వేణునాదంతో పులకింపచేస్తూ ఉంటాడు! అలాంటి ప్రదోష సమయాల్లో దేవగంధర్వ మహర్షి సిద్ధులందరూ పరమాత్మ స్వరూపాన్ని కొలుస్తూ ఉంటారుట. కాబట్టి ప్రదోష సమయాల్లో శివుని ఆరాధిస్తే! శివుని ఆశీస్సులతోపాటు మిగతా దేవతల ఆశీస్సులు కూడా ఏకకాలంలో మనం పొందగలుగుతామని చెప్పబడింది. ఇంకా మనకు ఆ అర్ధనారీశ్వర స్వరూపాన్ని ధ్యానిస్తే! రెండు ప్రయోజనాలు లభిస్తాయట. కామం! అంటే కోర్కెలను నియంత్రించే శక్తి మరియు కాలాన్ని అంటే మరణాన్ని జయించే శక్తిని ప్రసా దిస్తాడుట! ఇంకా ఈ ప్రదోష దర్శనం సర్వశుభాలను కలుగచేసి, సర్వదారిద్ర్య బాధలను తొలగించి సర్వసంపత్తులు అనుగ్రహస్తుంది అని చెప్పబడింది.

**ఏకాదశి:** కార్తీకమాసంలో అత్యంత విశేషమైనది. ఉత్థానైకాదశి అంటే శ్రీ మహావిష్ణువు పాలకడలిలో ఆదిశేషుని పాన్పుపైన ఆషాడ శుద్ధ ఏకాదశినాడు తనయోగనిద్రను ప్రారంభించి తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశినాడు కనులు విప్పి యోగ నిద్ర నుండి మేల్కొన్న రోజుకే ఉత్థాన ఏకాదశి అనే పేరు. ఆ మరుసటి రోజు ద్వాదశినాడు ముప్పై ముగ్గురు దేవతలలో శ్రీ మహాలక్ష్మీ సమేతుడై తులసీ ధాత్రివనంలో ఉంటాడని చెప్తారు. ఈ ద్వాదశిని క్షీరాబ్ధి ద్వాదశి అంటారు అంటే, పూర్వం కృతయుగంలో దేవదానవులు పాలసముద్ర మధనం చేసిన రోజు. కనుక దీనికి క్షీరాబ్ధి ద్వాదశి అను పేరు వచ్చింది. పాల సముద్రాన్ని చిలికారు కనుక చిల్కు ద్వాదశి అని కూడా అంటారు. కనుక స్త్రీలు ఈ రోజు వారి సౌభాగ్య సంపదల కోసం తులసీ ధాత్రి (తులసికోట) దగ్గర విశేష దీపారాధనలు చేసి షోడశోపచారాలతో తులసీధాత్రి లక్ష్మీనారాయణులను పూజిస్తారు. ఆ రోజు దేశం నలుమూలలా ఉన్న ఆలయాలలోని లక్ష్మీనారాయణ మూర్తులను మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపకాంతితో, బాణసంచాలతో సమీప నదీజాలలో తెప్పోత్సవం నిర్వహిస్తూ ఉంటారు. కార్తీక పూర్ణిమనాడు వరిగడ్డిని వెంటిగా చుట్టి దానిని రెండు స్తంభాలకు కట్టి ఆ వెంటిని మూడుమార్లు కాగడాలతో వెలిగిస్తూ వాటి క్రింది పార్వతీపరమేశ్వరుల ప్రతిమలను పల్లకిలో ఉంచి మూడుసార్లు త్రిప్పి జ్వాలాతోరణ వేడుకను నిర్వహిస్తారు. అలా హరిహరాదులకు ప్రత్యేక ఉత్సవ వేడుకలు నిర్వహిస్తారు. ఇలా ఈ కార్తీకమాస విశేషాలను కొనియాడి చెప్పడానికి సహస్రముఖాలు కలిగిన ఆదిశేషుడు, చతుర్ముఖుడైన బ్రహ్మకే సాధ్యం కాదని చెప్పగా, ఇక మానవ మాత్రులమైన మనమెంత?" అని సూతమహాముని చెప్పారు.

**దీపారాధన:** కార్తీకమాసంలో అత్యంత విశేషమైనది. ఉత్థానైకాదశి అంటే శ్రీ మహావిష్ణువు పాలకడలిలో ఆదిశేషుని పాన్పుపైన ఆషాడ శుద్ధ ఏకాదశినాడు తనయోగనిద్రను ప్రారంభించి తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశినాడు కనులు విప్పి యోగ నిద్ర నుండి మేల్కొన్న రోజుకే ఉత్థాన ఏకాదశి అనే పేరు. ఆ మరుసటి రోజు ద్వాదశినాడు ముప్పై ముగ్గురు దేవతలలో శ్రీ మహాలక్ష్మీ సమేతుడై తులసీ ధాత్రివనంలో ఉంటాడని చెప్తారు. ఈ ద్వాదశిని క్షీరాబ్ధి ద్వాదశి అంటారు అంటే, పూర్వం కృతయుగంలో దేవదానవులు పాలసముద్ర మధనం చేసిన రోజు. కనుక దీనికి క్షీరాబ్ధి ద్వాదశి అను పేరు వచ్చింది. పాల సముద్రాన్ని చిలికారు కనుక చిల్కు ద్వాదశి అని కూడా అంటారు. కనుక స్త్రీలు ఈ రోజు వారి సౌభాగ్య సంపదల కోసం తులసీ ధాత్రి (తులసికోట) దగ్గర విశేష దీపారాధనలు చేసి షోడశోపచారాలతో తులసీధాత్రి లక్ష్మీనారాయణులను పూజిస్తారు. ఆ రోజు దేశం నలుమూలలా ఉన్న ఆలయాలలోని లక్ష్మీనారాయణ మూర్తులను మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపకాంతితో, బాణసంచాలతో సమీప నదీజాలలో తెప్పోత్సవం నిర్వహిస్తూ ఉంటారు. కార్తీక పూర్ణిమనాడు వరిగడ్డిని వెంటిగా చుట్టి దానిని రెండు స్తంభాలకు కట్టి ఆ వెంటిని మూడుమార్లు కాగడాలతో వెలిగిస్తూ వాటి క్రింది పార్వతీపరమేశ్వరుల ప్రతిమలను పల్లకిలో ఉంచి మూడుసార్లు త్రిప్పి జ్వాలాతోరణ వేడుకను నిర్వహిస్తారు. అలా హరిహరాదులకు ప్రత్యేక ఉత్సవ వేడుకలు నిర్వహిస్తారు. ఇలా ఈ కార్తీకమాస విశేషాలను కొనియాడి చెప్పడానికి సహస్రముఖాలు కలిగిన ఆదిశేషుడు, చతుర్ముఖుడైన బ్రహ్మకే సాధ్యం కాదని చెప్పగా, ఇక మానవ మాత్రులమైన మనమెంత?" అని సూతమహాముని చెప్పారు.

**విశిష్టత:** ఆయా మాసాలలో చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రంలో ఉంటాడో ఆ నక్షత్రం పేరే ఆ మాసానికి వస్తుంది. కృత్తికా నక్షత్రంపై చంద్రుడు పూర్ణుడై ఉండటంవల్ల ఈ మాసానికి కార్తీకమాసమని పేరు. ఈ మాసంలో కృత్తిక నక్షత్రానికి, దీపారాధనకు, సోమవారాలకు ప్రాధాన్యత ఉంది. ఈ విషయాలను గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**కృత్తికా నక్షత్రం:** కృత్తికానక్షత్రానికి నక్షత్రాలలో మంచి ప్రాముఖ్యత ఉంది. దేవతలలో ప్రథముడైన అగ్నిదేవుడు ఈ నక్షత్రానికి అధిపతి. అగ్ని నక్షత్రాలైన కృత్తిక, ఉత్తర, ఉత్తరాషాడలలో మొదటిది కృత్తికయే. వేదకాలంలో సంవత్సరం కృత్తికా నక్షత్రంతోనే ఆరంభమయ్యేది. ఈ నక్షత్రాన్ని అగ్ని నక్షత్రమని అంటారు. అగ్ని ఆరు ముఖాలు కలవాడు. కృత్తికలు కూడా ఆరు నక్షత్రాలు. ఈ కృత్తికలు ఒక విశిష్టత ఉంది. అదేమిటంటే కుమారస్వామిని షణ్ముఖుడు అంటారు. అంటే ఆరు ముఖాలు కలవాడని అర్థం. ఆకాశంలోని ఆరు కృత్తికా నక్షత్రాలు మాతృమూర్తులై పాలు యివ్వగా కుమారస్వామి ఆరు ముఖాలతో పాలు త్రాగాడు. ఈ విధంగా కృత్తికలచే పెంచబడటంతో కుమరస్వామికి కార్తికేయుడని పేరు వచ్చినది. ఈ కారణాల వల్ల కృత్తికలకు ప్రాముఖ్యం కలిగింది.

**కార్తీక దీపాలు:** ఈ మాసంలో చెప్పుకోదగ్గ మరో అంశం దీపారాధన. ఈ మాస ప్రారంభం నుండి సూర్యోదయానికి పూర్వమే లేచి నదీస్నానం చేసి శుచిగా, పొడిబట్టలు ధరించి దీపారాధన చేయాలి. ఈ మాసంలోనే జ్వాలా తోరణాన్ని కొన్ని చోట్ల వెలిగిస్తారు. ఈ కాలమంతా దేవాలయాలన్నీ దీపాలచే అలంకరించబడి ప్రజలను ఉత్తేజపరుస్తూ శోభాయమానంగా ఉంటాయి. ప్రతి ఇంటిముంగిట ఈ మాసాంతం వరకు దీపం వెలుగుతూ ఉంటుంది. కార్తీకమాసంలో స్త్రీలు నదులలో, కోనేటిలలో దీపాలు వదలుతారు. ఈ దీపాలు ఆకాశంలోని చుక్కల్లాగా ప్రకాశవంతంగా వెలుగుతూ కన్నులపండుగను కలుగచేస్తాయి. ఈ మాసంలో స్త్రీలు దీపాన్ని దానంగా ఇస్తారు. దీని వల్ల వారికి ఎనలేని కీర్తిసౌ భాగ్యాలు కలుగుతాయని భావిస్తారు. ఈ దీపాలు మనిషిలోని అజ్ఞానమునే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును నింపుతాయి.

# మహిళలపై అత్యాచారాలు, సైబర్ నేరాలపై అవగాహన

ములకలచెరువు – సూర్య వాస్తవం: ములకలచెరువు మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాల మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజీ లలో మంగళవారం హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అఫ్ ఇండియా ఆధ్వర్యంలో చిన్నారుల మరియు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు కు ముఖ్యఅతిథిగా ఎస్సై గాయత్రి, ఏపీ తెలంగాణా విజిలెన్స్ సెల్ చైర్మన్ తనకంటి వేణుగోపాల్ రెడ్డి,ఎడ్యుకేషనల్ డైరెక్టర్ సమ్మిరెడ్డి కృష్ణా రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులు, మహిళల పై అకృత్యాలు జరగకుండా ఉండాలంటే యువత సరిఅయిన మార్గంలో పయనించాలని అలాగే, అవసరం ఉన్నంత మేరకు మాత్రమే మొబైల్ వాడాలని అప్పుడు మీకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది అని తెలియజేసారు. మానవ హక్కులకు భంగం జరిగితే వెంటనే హ్యూమన్ రైట్స్ ప్రతినిధులను సంప్రదించాలని తెలియజేసారు. విద్యార్థులు నైతిక విలువలు పాటిస్తూ విద్యపైన, ఆసక్తి చూపాలని తెలిపారు. పిల్లలు సైబర్ నేరాల




బారిన పడకుండా డ్రగ్స్, మద్యపానం వంటి దురలవాలట్లకు దూరంగా వుండాలని తెలియజేసారు. విలువలతో కూడిన విద్యను అభ్యశించాలని తెలియజేసారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం మా శాయశక్తుల కృషి చేస్తాము. వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటే అధ్యాపకులుగా మాకు ఎంతో సంతోషంగా ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కవిత,జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ అల్తాఫ్ బాను, మోడల్ స్కూల్ చైర్మన్ కృష్ణ కుమార్ రెడ్డి, మాజీ చైర్మన్ సుధాకర్, మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలు, భూములకు రక్షణ కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



కురబలకోట – సూర్యవాస్తవం: కురబలకోట మండల పరిధిలో ప్రభుత్వ స్థలాలు, భూములకు తగిన విధంగా రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కురబలకోట మండలం అంగళ్ళు గ్రామాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అంగళ్లు మందలి విశ్వం ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఎన్హెచ్ 42 ను ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 118లో జరిగిన ఆక్రమణలను తొలగించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని తాసిల్దారు, సిబ్బందితో కలిసి కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నెంబర్ 118 లో 3.66 ఎకరాల పూర్తి రస్తా పోరంబోకు ప్రభుత్వ భూమి ఉందని, ఇందులో 28 సెంట్ల స్థలం ఆక్రమణకు గురి అయినట్లు తాసిల్దారు కలెక్టరుకు వివరించారు. ఆక్రమణకు గురైన స్థలంలో 12 అక్రమ కట్టడాలు ఉన్నాయని, వాటిలో నాలుగు చిన్న రేకుల షెడ్లు, మిగిలినవి బేస్మెంట్లు ఏర్పాటు చేసుకున్నారని వాటన్నింటినీ తొలగించి ప్రభుత్వ పరంగా స్వాధీనం చేసుకున్నామని, ఆ ప్రాంతంలో ట్రెంచ్ ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతం మ్యాపులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే వెంటనే ఆపాలని వీఆర్వోలు, క్షేత్రస్థాయి సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ భూములను కాపాడడం అధికారుల బాధ్యత. ప్రభుత్వ స్థలాలు, భూములకు తగిన విధంగా రక్షణ కల్పించాలని, విధుల నిర్వహణలో ఎవ్వరూ నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దారు తపస్విని, ఆర్ ఐ బాలసుబ్రమణ్యం, ఎస్సై దిలీప్ కుమార్, సర్వేయర్ భువనేశ్వరి, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు సత్ప్రవర్తనతో మెలగాలి



కడప – సూర్యవాస్తవం: మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రాజెక్ట్ డైరెక్టర్ కడప వారి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల యందు విద్యార్థినులకు బాల్య వివాహ చట్టం, ఫోక్స్ చట్టము, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 తోపాటు పిల్లలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు, వాటి బారిన పడకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. పిల్లలు ఏ పని చేసినప్పటికీ ఆలోచించి తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్త పడాలని సత్ప్రవర్తనతో మెలగాలని అప్పుడే మీరు అనుకున్నటువంటి గమ్యాన్ని చేరుకోగలరని పిల్లలకి తెలియజేశారు, 18 సంవత్సరాల లోపు ఉన్నటువంటి పిల్లలందరూ ఈ చట్టం పరిధిలోకి వస్తారని, 18 సంవత్సరాల లోపు ఉన్నటువంటి పిల్లలు అనేక రకాల సమస్యలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అటువంటి వారికి మిషన్ వాత్సల్య పథకం ద్వారా అందిస్తున్నటువంటి సేవలను వివరించడంతోపాటు సమాజంలో జరుగుతున్నటువంటి ప్రతి విషయాలపైన అవగాహన పెంపొందించుకోవాలని, అనాలోచిత తొందరపాటు నిర్ణయాలతో చక్కటి భవిష్యత్తును కోల్పోకూడదని, మంచి చెడులను గ్రహిస్తూ అవగాహనతో నడుచుకున్నప్పుడే వారి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసిన వారు అవుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము యందు లక్ష్మీ ప్రసన్న వార్డ్ మహిళా పోలీసు ప్రత్యూష, లక్ష్మి, శ్రీదేవి, సూపర్‌వైజర్ లు, అధ్యాపకులు, ప్రిన్సిపల్.శోభారాణి పాల్గొన్నారు.

# యాజమాన్య పద్ధతులపై అవగాహన అవసరం

## - మండల వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి




సిద్ధవటం – సూర్యవాస్తవం: రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి తెలిపారు. సిద్దవటం మండలంలోని వంతాటిపల్లె, ఎస్. రాజంపేట గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి రమేష్ రెడ్డి మాట్లాడుతూ వరి పంటలో ఉత్తమ యాజమాన్య పద్ధతి గురించి రైతులకు అవగాహన ఎంతో అవసరమన్నారు. వేరుశనగ విశిష్ట రకాన్ని రబీలో నవంబర్ 15 నుండి డిసెంబర్ 15 లోపల సాగు చేసుకోవాలన్నారు. వరి పంటలో ఆకు ముడత, పచ్చ దోమ, ఆకునల్లి తెగులు సోకిందని రైతులు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర వ్యవసాయ సహాయకులు ప్రేమ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



**సిద్ధవటం - సూర్యవాస్తవం:** నాగుల చవితి పండగ పర్వదినాన్ని మంగళవారం సిద్ధవటం మండలంలోని మహిళలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలు తెల్లవారుఝాము నుంచే పుణ్య స్థానాలు చేసి సమీప నాగుల పుట్ట ఆలయాలకు వెళ్లి తమ మొక్కులు తీసుకున్నారు. మండల పరిధిలోని మాధవరం-1 గ్రామంలో వెలసిన శ్రీశ్రీ గంగాభవాని ఆలయ ప్రాంగణంలో వెలసిన నాగల పుట్టకు దారాలు చుట్టి ప్రత్యేక పూలతో అలంకరణ చేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## సమగ్ర పంటల యజమాన్యం ద్వారా మంచి దిగుబడి

**- కె.వి.కె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వీరయ్య**



**దువ్వూరు - సూర్య వాస్తవం:** వరి మినుము పంటల్లో సమగ్ర పంటల యాజమాన్యం ద్వారా మంచి దిగుబడి సాధించవచ్చు అని కృషి విజ్ఞాన కేంద్రం కడప సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వీరయ్య పేర్కొన్నారు. మంగళవారం పొలం పిలుస్తోంది లో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వీరయ్య పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా దువ్వూరు గ్రామంలో రైతు సేవా కేంద్రం లో గ్రామంలోని రైతులతో సమావేశమై గ్రామంలో సాగు చేస్తున్న ప్రధాన పంటలైన వరి, మినుము, జొన్న, మొక్కజొన్న లో యజమాని పద్ధతులు పై కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వీరయ్య వరి పంటలో సాగు పద్ధతులు ఎరువులు యజమాన్యం, తెగులు పురుగుల నివారణ అలాగే మినుము పంటను పరిశీలించి మినుములో పల్లాకు తెగులు పై అవగాహన కల్పించినారు. మండల వ్యవసాయ అధికారి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సబ్సిడీలు రైతు సేవ కేంద్రంలో అందుతున్న సేవలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు వ్యవసాయ ఉద్యానవన సహాయకులు చరణ్, విమత గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పోలీసుల సేవలు అభినందనీయం..!

**- స్కూలు ఆవరణ శుభ్రం - ప్రశంసలు అందుకున్న పోలీసులు**



**దువ్వూరు - సూర్య వాస్తవం:** దువ్వూరు మండలంలోని పుల్లారెడ్డి పేట జడ్పీహెచ్ హైస్కూల్లో గడ్డి, పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో దువ్వూరు పోలీసులు శుభ్రపరిచారు. మంగళవారం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మైదుకూరు డిఎస్పీ రాజేంద్ర ప్రసాద్, మైదుకూరు రూరల్ సీఐ శివ శంకర్ ఆధ్వర్యంలో దువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్ , సిబ్బంది జె.సి.బి తో స్కూల్ ఆవరణంలో మొలిచిన గడ్డి,పిచ్చి మొక్కలను తొలిగించారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాల్లో పోలీసుల చొరవ, కృషిని అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



**కడప - సూర్య వాస్తవం ప్రతినిధి:** కడప కడప నగరంలోని కో-ఆపరేటివ్ కాలనీ వైట్ హౌస్ నందు ప్రజా దర్బార్ లో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్సీ సి. రామచంద్రయ్య. కడప నగరంలోని కో-ఆపరేటివ్ కాలనీ నందు మాజీ మంత్రి మాజీ పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్య స్వగృహంలోని వినతి పత్రాలు అందుకుంటున్న ఎమ్మెల్సీ. తన దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలు ను విన్న వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలి అని సంబంధిత అధికారులను చెప్పడం జరిగింది.

## కార్తీక మాస వన భోజన మహోత్సవం



**మైదుకూరు - సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలం, శ్రీ నాగనాదేశ్వర స్వామి కోన దేవస్థానం వద్ద 10 నవంబర్ 2024వ తేది ఆదివారం కార్తీకమాస వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని రెడ్ల వనభోజన సమితి ప్రతినిధులు దుంపలగట్టులోని వారి స్వగృహంలో వైఎస్సార్ సిపీ నేత, ఏపీఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డిని ఆదివారం ఆహ్వానించారు. వీలైన మేర తప్పక హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని రెడ్ల వనభోజన సమితి ప్రతినిధులకు రెడ్యం తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ఆనందనీయమని దీనిని తాను అభినందిస్తున్నానని ప్రతినిధులకు రెడ్యం తెలిపారు.

# రాష్ట్రంలో పూర్తిగా క్షీణించిన శాంతిభద్రతలు



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 5 నెలల కూటమి పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక వైఎంఆర్ కాలనీలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 5 నెలల కాలంలోనే దాదాపు వంద మంది అడ బిడ్డలను చంపేశారని, రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైందని, ఇద్దరు ఆడబిడ్డలకు జన్మనిచ్చిన తండ్రిగా మాట్లాడుతున్నానని, రాష్ట్రంలో ఏ ఇంట్లో ఆడపిల్లలైనా కాలేజీక్, స్కూల్ కనో, షాపింగ్ కనో వెళితే భద్రంగా ఇంటికి వస్తార న్న నమ్మకం లేదన్నారు. అత్యాచార ఘటనల్లో నిందితులకు కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని ఉంటే వందమంది అడబిడ్డలు చనిపోయేవారు కాదనిం వారి మానప్రాణాలు పోయేవి కాదని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం అయితే జగన్మోహన్ రెడ్డిని, జగన్ మోహన్ రెడ్డి కుటుంబాన్ని విమర్శించడానికి వీరి కాలం సరిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నంద్యాల వద్ద జరిగిన ఘటనలో మేల్కొని ఉంటే బాగుండేదన్నారు. మూడు సంవత్సరాల చిన్నారిని మానభంగం చేస్తున్నారంటే పట్టి నడిరేడ్లో వీరిని ఉరి తీయాలన్నారు. పవన్ కళ్యాణ్ స్పష్టంగా హెరింమంత్రి సమర్థవంతంగా పనిచేయడం లేదని చెప్పారని అన్నారు. ఇది హెూం మంత్రిని విమర్శించినట్లు కాదు ముఖ్యమంత్రిని విమర్శించినట్లేవన్నారు. పవన్ కళ్యాణ్ పోలీసులను హెచ్చరించడం పై తాను ప్రశ్నిస్తున్నానని, 2019 నుంచి 2024 వరకు ఇంతగా జరగలేదని అప్పుడు కూడా ఇదే అధికారులు ఉన్నారని గుర్తు చేశారు. నేరం చేసే వారి అలోచనలు బలహీనంగా తయారయ్యాని తెలిపారు. మద్యం, మత్తుపదార్థాలు వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పోలీసులకు విధి నిర్వహణలో స్వేచ్ఛ కలిగించారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా శాంతి భద్రతలను పరిరక్షించి, మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మరో ఘటన జరిగితే తాను ప్రొద్దుటూరు వేదికగా ఉద్యమానికి సిద్ధమవుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, కౌన్సిలర్లు గుర్రం లావణ్య, జయంతి, సత్యం, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పాతకోట ముని వంశీధర్ రెడ్డి, నాయకులు భీమునిపల్లె నాగరాజు, ద్వార్శల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూమిరెడ్డి రవికళ్యాణ్‌కు సన్మానం



**మైదుకూరు - సూర్య వాస్తవం:** ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ బ్లడ్ డోనార్ ఆర్గనైజేషన్స్ సహకారంతో ఖూన్ కా రిస్టా ఎన్జీఓ ఆధ్వర్యంలో ఆంధ్ర, తెలంగాణ బ్లడ్ డోనర్స్ మధ్య కడప కలెక్టర్ కార్యాలయం నందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ జాన్ సెక్రటరీ భూమిరెడ్డి రవికళ్యాణ్ కు ముఖ్య అతిథుల మధ్య సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదా భరతమాత సేవలో నిరంతర సేవా కార్యక్రమాలు చేపడుతూ 23 సార్లు బ్లడ్ డొనేషన్ చేసి మోటివేషన్ ల ద్వారా చాలామందికి బ్లడ్ సహాయం చేయడానికి ఏర్పాటు చేయడం జరిగిందని రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటూ రక్తదానం చేస్తూ ఇతరుల ప్రాణాలు కాపాడుతూ వారికి పునర్జన్మ కలిగించిన వారమవుతామని అన్ని దానాల కన్నా రక్తదానం ఎంతో గొప్పదని వాటిని డబ్బుతో కొనలేమని అన్ని బంధాల కన్నా రక్త బంధం ఎంతో గొప్పదని తెలిపారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ బ్లడ్ డోనార్ ఆర్గనైజేషన్స్ సహకారంతో ఖూన్ కా రిస్టా ఎన్జీఓ ఆధ్వర్యంలో డి ఆర్ డి ఎ మీటింగ్ హాక్ , కడప కలక్టరెట్ నందు రక్తదాన శిబిరాల ఆవశ్యకత మీద ఒక్కరోజు అవగహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుండి 100 మంది ఎన్జీఓ లు స్వచ్ఛంద సేవకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫెరిడేషన్ ఆఫ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ మాజీ జాతీయ అధ్యక్షుడు కె.పి రాజా గోపాలన్,ఫెరిడేషన్ ఆఫ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ జాతీయ అధ్యక్షుడు పాలకమండల్ సభ్యుడు బిశ్వరూప్ విశ్వాస్, ఫెరిడేషన్ ఆఫ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ రాష్ట్ర ప్రెసిడెంట్ నేషనల్ ఎడ్యుకేట్ కమిటీ సభ్యుడు దేవ ప్రియదర్, శివస్య వేమం, సంతోష్ చలికార్, పుష్యమిత్ర, మైనతుల్ల, ఎం. తారీక్ ఆలీ, ప్రతినిధులుపిద్ధో ప్రతినిధులు తిరుపతి డాక్టర్ రవికుమార్, తిరుపతి డాక్టర్ ప్రవీణ్, నెల్లూరు డాక్టర్ యశోవర్ధన్, కడప డాక్టర్ రాజేంద్ర, కడప డాక్టర్ సంధ్య, తిరుపతి డాక్టర్ సురేష్, పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త కేంద్రాలకు సంబంధించిన మార్పులు డ్రగ్స్ అండ్ కాస్మోటిక్ యాక్ట్ విషయాలపై అవగాహన ఆదర్శవంతమైన సేవలు రక్తమార్పిడి, స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ఎటువంటి గాథలను ఎన్నుకోవాలో రక్తదానం ఎంపిక ప్రమాణాలు పత్తదాతల ఉంది విరాళాలు పోస్ట్ డొనేషన్ కౌంటింగ్ రక్తదానం హ్యాపీ రిసిస్ ప్రక్రియ పచ్చిపుల దాత పతి చర్యలు రక్తదానం నాణ్యత ప్రోత్సహించడంలో రక్త కేంద్రాలు స్వచ్ఛంద సేవకుల పాత్ర వంటి వివిధ విషయాలపై పూర్తిస్థాయి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. వచ్చిన స్వచ్ఛంద సేవకులకు ఎన్జీవోస్కు వారి సేవలను అభినందిస్తూ ప్రతి సామాజిక అంశంలో మీ భాగస్వామ్యానికి మేము హృదయపూర్వకంగా ధన్యవాదాలుతెలియజేస్తున్నాము, హద్దులు, నిస్వార్థత లేకుండా మానవత్వం చర్యలో ఉండటం చాలా గొప్ప విషయం. తోటి పౌరులకు సేవ చేయడం గొప్ప సంతృప్తిని కలిగించినప్పటికీ, సేవ యొక్క చేదు సత్యాన్ని బహిర్గతం చేయడం చాలా బాధాకరమైనది అయినప్పటికీ, మా సమాజ అవసరాలకు శ్రద్ధ మరియు మద్దతు ఇవ్వడం, మీ సహకారం ఈ సమాజానికి గణనీయమైన మార్పును కలిగించే ఉద్దేశ్యంతో అందించబడింది. మానవత్వం ఇప్పటికీ ఉనికిలో ఉంది అనే వాస్తవాన్ని సమీక్షించండి, మన ప్రియమైన మానవతా వ్యక్తిత్వం తన జీవితంలో ప్రచారం చేసి ఆచరించింది అభినందిస్తూ బ్లడ్ హీరో అవార్డుతో శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మీకోసం సేవా సంస్థ విష్ణు, అమ్మ సేవా సమితి శివశంకర్, నేస్తం సేవాసమితి కొండారెడ్డి, వినాయక ఫౌండేషన్, కేర్ క్లబ్, వీరబ్రహ్మేంద్ర సేవ మాలకొండయ్య, మదర్ తెరిసా ఫౌండేషన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అవధూత కొండయ్య స్వామి జయంతి వేడుకలు




మైదుకూరు - సూర్య వాస్తవం: వైయస్సార్ కడప జిల్లా మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని నీళ్ల స్వామి గ్రామం పూసయ్య గారి ఆశ్రమం ధరణి తిమ్మాయ పల్లె గ్రామంలో ఉండే ఓం దిగంబర అవధూత కొండయ్య స్వామి వారి 43వ జన్మదిన జయంతి శుభ సందర్భంగా స్వామివారి శిష్యులలో ఒకరైన మైదుకూరు గొల్లపల్లి గ్రామానికి చెందిన భూమిరెడ్డి రవి కళ్యాణ్ స్వామి వారి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరగాలని ఆయన ఖ్యాతి విస్తరించాలని ఈ సంవత్సరం నందు యూపీ ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ ఆస్థానంలో వెలువడిన అయోధ్య రామ మందిరం నిర్మాణంలోని శ్రీ బాల రామస్వామిని దర్శించుకుని తీర్థ చైత్ర ట్రస్ట్ నందు శ్రీ అవధూత కొండయ్య స్వామి ఆశీస్సులతో భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో అయోధ్య మహానగరం నందు కొండయ్య స్వామి 43వ జయంతి వేడుకలు నవంబర్ 5వ తేదీ అంగరంగ వైభవంగా జరగాలని అయోధ్య మహానగరంలో బ్యానర్ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రవి కళ్యాణ్ మాట్లాడుతూ స్వామి వారి పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర స్థాయి నుంచి వచ్చే స్వామీజీ వారి శిష్యులు స్వామివారి క్షేత్రంలో ఎవరికి ఎటువంటి లోటు లేకుండా జరగాలని నవంబర్ 5 నుండి 9వ తేదీ వరకు నిత్య అన్నదాన కార్యక్రమాలతో స్వామి వారి ఆశీస్సులు కృపాకటాక్షాలు పొందుతూ సాంస్కృతిక కార్యక్రమాలతో చెక్కభజన కోలాటం హరిచంద్ర నాటకం మాధవ ఈవెంట్స్ వారి చేతుల మీదుగా బొమ్మన సుబ్బరాయుడు ఆధ్వర్యంలో జబర్దస్త్ కార్యక్రమాలు రాష్ట్ర వృషభ రాశిలో బండలాగు పోటీలలో స్వామివారి ఆశీస్సులు కోసం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుటకు కేకులు తీసుకుని రావడం జరుగుతుందని రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే వారికి అందరికీ అన్ని సౌకర్యాలతో స్వామి వారి ఆశీస్సులు పొంది ఎంతోమందికి శుభాలు జరిగాయని స్వామి వారి ధరి చేరిన వారికి కష్టాలు తొలగిపోతున్నాయని తెలిపారు. వేల మంది బత్తాదుల మధ్య ఆయన జన్మదిన వేడుకలు జరుగుతున్నాయని ఎంతోమందికి ఐదు రోజులపాటు అన్నదాన కార్యక్రమాల ద్వారా నిరాశ్రయులకు మరియు సమాజానికి ఆకలి తీర్చిన వారు అవుతున్నారని వ్యాపార నిమిత్తంలో స్వామివారి ఆశీస్సులు పొంది వ్యాపారం చేసుకుంటూ జీవనం పొందుతున్నారని రాష్ట్రస్థాయి వివిధ ప్రాంతాల నుండి కుటుంబ సభ్యులు కుటుంబీకులు వివిధ సమస్యలతో స్వామివారి దరి చేరగా స్వామి దివ్య తేజస్సు మహిమ ద్వారా ఆశీర్వాదాలు పొంది విజయాలు సాధిస్తున్నారని తెలిపారు.

# గానుగపెంట హనుమంతరావుకు ఘన సన్మానం



**మైదుకూరు - సూర్య వాస్తవం:** స్వర్గీయ జానుమద్ది హనుమచ్ఛాస్త్రి శతజయంతి మహెూత్సవంసందర్భంగా కడప సిపి బ్రౌన్ సమావేశ మందిరంలో, మహాకవయిత్రి మొల్ల సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావును సత్కరిస్తున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్, అవనిగడ్డ శాసనసభ్యులు, పూర్వపు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, శతావధాన సమ్రాట్ బ్రహ్మశ్రీ గండ్లూరి దత్తాత్రేయ శర్మ, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పైనేని తులసీనాధం నాయుడు, జానుమద్ది కళా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జానుమద్ది విజయభాస్కర్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ఐదు దశాబ్దాలుగా విద్వాన్ డాక్టర్ గానుగ పెంట హనుమంత రావు, విద్య, సాహిత్య, పరిశోధన, పత్రికా రంగాలలో చేస్తున్న కృషిని గురించి ప్రశంసించారు.

## మంత్రి సవితకు ఘన స్వాగతం



**పులివెందుల - సూర్య వాస్తవం:** ఆంధ్ర ప్రదేశ్ చేనేత శాఖ మంత్రి కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత కు పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలుగు తమ్ముళ్లు మంగళవారం ఘన స్వాగతం పలికారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా పులివెందుల మీదుగా కడపకు వెళ్ళారు.ఈ సందర్భంగా మార్గమధ్యంలో ఉన్న పులివెందులలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని మంత్రి సవిత సందర్శించి అనంతరం పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ రవీంద్రనాథ్ రెడ్డితో పులివెందుల సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. రవీంద్రనాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులను ఆమెకు పరిచయం చేశారు. అనంతరం ఆమె బిటెక్ రవితో పాటు ఇతర నాయకులతో పులివెందుల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పులివెందులలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

## అవధూత కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు



**మైదుకూరు - సూర్య వాస్తవం:** మైదుకూరు మండలం తిమ్మాయిపల్లి పూసల ఆశ్రమంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ అవధూత కొండయ్య స్వామి పుట్టినరోజు వేడుకలు ఇతర రాష్ట్రాలు జిల్లాల నుండి వేలాదిగా తరలివచ్చిన కొండయ్య స్వామి వారి భక్తులు కోలాటం, చెక్కభజన, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించనున్న వేడుకలు స్వామివారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు దర్శనం చేసుకున్నందుకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు మరికొద్ది గంటల్లో భారీ స్థాయిలో కేకును కట్ చేయనున్న కొండయ్య స్వామివారు. వేలాదిమందికి మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న భక్తులుపూజలు నిర్వహించి అన్నదానం ప్రారంభించిన అవదూత కొండయ్య స్వామి వారు రాత్రికి జబర్దస్త్ కామెడీ తో పాటలతో అలరించనున్న నటి నటులు సీఐ ఎస్ ఐ పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన డిఎస్పీ రాజేంద్ర ప్రసాద్ వివిధ కార్యక్రమాలతో కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు జరుగుతున్నాయి.

## సెప్టిక్ ట్యాంక్ శుభ్రంగా ఉంచుకోవాలి




**పులివెందుల - సూర్య వాస్తవం ప్రతినిధి:** పట్టణంలో సెప్టిక్ ట్యాంకులను శుభ్రపరిచే కార్యక్రమంలో పాల్గొనే ప్రతి కార్మికులు పి పిఈ కీట్స్ ధరించి విధుల్లో పాల్గొనాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ రాముడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రాముడు, మున్సిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ మున్సిపల్ ఇన్చార్జి వై యస్ మనోహర్ రెడ్డి తో కలిసి ది నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటేషన్ ఏకో సిస్టమ్ (నమస్తే) కార్యక్రమంలో భాగంగా సఫాయి కర్మచారి, (సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్) కార్మికులకు ప్రత్యేకంగా పి పి ఈ కిట్స్ ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రాముడు మాట్లాడుతూ సఫాయి కార్మచారి కార్మికులు ఆరోగ్యంగా ఉండాలంటే పి పి ఈ కిట్స్ ధరించి విధుల్లో పాల్గొనాలని అన్నారు. సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసిన అనంతరం పి పి ఈ కిట్స్ ను శుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్, ఖాదర్ బాషా, కో ఆప్షన్ సభ్యులు చంద్ర మౌళి సచివాలయం శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరుతో తనకు ప్రత్యేక అనుబంధం




**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ప్రొద్దుటరుతో తనకు అనుబంధం వుందని 'క' సినిమా హీరో కిరణ్ అబ్బవరం అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని సుధా థియేటర్ లో సందడి చేశారు. ఆయన హీరోగా నటించిన 'క'సినిమా విజయోత్సవం సందర్భంగా అభిమానులతో కలిసి సినిమాను కాసేపు తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే థియేటర్లో తాను ఊసరవెల్లి సినిమా చూశానని, ఈ థియేటర్లోనే తన సినిమా 'క' సినిమా రిలీజ్ కావడం తనకు సంతోషంగా ఉందన్నారు. ప్రొద్దుటూరు అంటే దసరా పండుగ గుర్తుకు వస్తుందని తాను దసరా వేడుకల్లో పాల్గొనేవాడినని ప్రొద్దుటూరుతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తన సినిమాను విజయవంతం చేసినందుకు ప్రేక్షకులకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సుజిత్, సందీప్, కిరణ్ అభిమానుల సంఘం అధ్యక్షుడు సురేష్, థియేటర్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న మహిళల కోలాటం



**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** స్థానిక గీతాశ్రమం వీధిలో వున్న ఎరుకలయ్య ఆశ్రమం నందు జరుగుతున్న నామా ఏకరసా నందగిరి స్వామి, కమాలక్షుమ్మ ఆరాధనా ఉత్సవాలలో భాగంగా 6వ రోజు మంగళవారం ఎరుకలయ్య స్వామి, కమాలక్షుమ్మ మూలవిరాట్టులకు నిత్య పూజలు, గీతా పారాయణం, అర్చన, కుంకుమార్చన, ప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం తాళాల హరిభజన, మహిళలతో కోలాటం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ రామచంద్రాచార్యులు, సిబ్బంది విజయ్, శారదా జూనియర్ కాలేజి కరస్పాండెంట్ సురేష్ బాబు రెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అవధూత శ్రీ కొండయ్యస్వామి జన్మదినోత్సవ వేడుకలు

**మైదుకూరు - సూర్య వాస్తవం:** అవధూత శ్రీ కొండయ్యస్వామి జన్మదినోత్సవ వేడుకలు ఏర్పాట్ల నిర్వహణలో శ్రీ కొండయ్యస్వామి భక్తుల 5 వ తేదిన జన్మదినోత్సవం సందర్భంగా జబర్దస్త్ నూకలరాజు టీమ్ వారి కార్యక్రమం- 5వ తేది రాత్రి మాధవ్ ఈవెంట్స్ వారిచే పాటకచేరి కార్యక్రమంఅలరించినున్న చెక్కభజన, కోలాట, సాంస్కృతిక కార్యక్రమాలు కడప జిల్లా, మైదుకూరు మునిసిపాలిటీ పరిధి, ధరణి తిమ్మాయపల్లెలో వెలసిన అవధూతశ్రీ కొండయ్య స్వామి 43వ జన్మదినోత్సవ వేడుక ఈ నెల 5 వ తేదిన జరగనుంది. ప్రతిఏటా స్వామి వారి పుట్టినరోజు వేడుక కార్యక్రమం సందర్భంగా ధరణీ తిమ్మాయపల్లెలో ఘనంగా తిరునాళ్ల నిర్వహిస్తారు. ఈ ఏడు మరితఘనంగా కార్యక్రమ నిర్వహణకు భక్త భృందం చర్యలు చేపట్టారు. స్వామివారిజన్మదినత్సోవ వేడుక సందర్భంగా కార్యక్రమాలను భక్త బృందం వివరించారు. నవంబరు 5వ తేదిన స్వామివారు భక్తుల మధ్యన కేక్ కట్ చేసిజన్మదినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా



కేకును భక్తులకుపంచిపెడతారు. ఈ సందర్భంగా కోలాటాలు, చెక్కభజన కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయి.

ఇదే రోజు రాత్రి జబర్దస్త్ నూకలరాజుటీమ్ వారిచే కార్యక్రమంతో పాటు, మాధవ్ ఈవెంట్స్ నెల్లూరు వారిచే పాట కచేరి కార్యక్రమ నిర్వహణ వుంటుంది. 6 వ తేది ఉదయం 6 గంటలకు రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు ప్రారంభమగుతాయి. ఈ పోటీల్లో మొదటి బహుమతిగా రూ. 3 లక్షలు, రెండవ బహుమతిగా 2 లక్షల రూపాయలు అందజేయనున్నారు. మొదటి బహుమతి దాత ప్రొద్దుటూరుకు చెందిన బుడ్డారామసుబ్బారెడ్డి, రెండవ బహుమతిని కడపకు చెందిన ప్రదీప్ రెడ్డి అందజేయనున్నారు. 7 వ తేదిన బండలాగుడు పోటీల నిర్వహణ ఉంటుంది. ఇందులో మొదటి బహుమతి నుంచి 5 స్థాయి వరకు బహుమతులుంటాయి. 7 వ తేదినే చిన్న బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. 8 వ తేదీన మనుష్యులచే గుండు ఎత్తు పందెం పోటీలు ఉంటాయి. శ్రీ అవధూత కొండయ్య స్వామి జన్మదిన వేడుకలు సందర్భంగా కార్యక్రమాలకు ఏర్పాట్లు నిర్వహిస్తున్నట్లు స్వామి భక్త బృందం వారు తెలిపారు.

# తొండలదిన్నెలో పశువులకు వైద్యసేవలు

**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) లో భాగంగా మంగళవారం ప్రొద్దుటూరు మండలంలోని గోపవరం వెంకటేశ్వర పశు వైద్య కళాశాల వారు నియోజకవర్గంలోని రాజుపాలెం మండలం తొండలదిన్నె గ్రామంలో ఉచిత పశువైద్య శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజుపాలెం ఏడి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. క్యాపులో మొత్తం 50 వరకు ఆవులు, గేదెలు, 150 జీవాలక గర్భ కోశ సంబంధిత వ్యాధులకు, చికిత్స, సర్జరీ ద్వార పిస్టును తొలగించడంతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు చికిత్స అందించారు. చివరి సంవత్సరం పశు వైద్య విద్యార్థులు గ్రామంలో మేలైన యాజమాన్య పద్దతుల ద్వారా అధిక పాల దిగుబడి, సంతానోత్పత్తి ఎలా పొందవచ్చో కరపత్రాలు పంపిణీ చేసి వివరించారు. ఈ క్యాంపులో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్




ఇందిర, డాక్టర్ జ్యోతి, పశు వైద్యాధికారులు డాక్టర్ ప్రదీప్ కుమార్, పశువైద్య అధ్యాపకులు డాక్టర్ సురేంద్ర, డాక్టర్ సాయి గునరంజన్, డాక్టర్ అంజలి, డాక్టర్ విజయకుమార్, రహానాబేగం, జాషువా పాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# సివిల్స్ అభ్యర్థులకు హైదరాబాద్‌లో శిక్షణ

**ప్రొద్దుటూరు - సూర్య వాస్తవం:** స్థానిక కొర్రపాడు రోడ్డులోని కామిశెట్టి సుబ్బారావు చెన్నమ్మ డిగ్రీ కళాశాలలో ఆదివారం జరిగిన సివిల్స్ ఉచిత శిక్షణ అర్హత పరీక్షకు రాత మరియు మౌఖిక పరీక్ష ద్వారా 25 మంది ఎంపికయ్యారని, వీరికి హైదరాబాద్ లో ఉచిత శిక్షణ అందిస్తారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి తెలిపారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ మరియు డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపికైన వారు హైదరాబాద్ అశోక్ నగర్ లో గల డాక్టర్ లక్ష్మయ్య ఐఏఎస్ అకాడమీలో ఉచిత శిక్షణ తీసుకుంటారని వివరించారు. అలాగే గ్రూప్ వన్, గ్రూప్ టూ పరీక్షల ప్రిలిమినరీకి ఎంపికైన పురుషులకు కూడా అర్హత



పరీక్ష పెట్టి ఉచితంగా శిక్షణ అందజేస్తామని, ఆసక్తి కలిగినటువంటి వారు 9949332920 నెంబర్ను సంప్రదించ వలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం నూతన కార్యవర్గం

**దువ్వూరు - సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం నూతన కార్యవర్గ సమావేశం ఆదివారం విజయవాడలో రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు మండలం చిన్న సింగన పల్లె గ్రామానికి చెందిన నారుపల్లె జగన్ మోహన్ రెడ్డిని నియమించారు. అలాగే వైయస్సార్ కడప జిల్లా అధ్యక్షునిగా కడప పట్టణానికి చెందిన లింగందిన్నె విజయభాస్కరరెడ్డిని నియమించారు. నంద్యాల పట్టణానికి చెందిన సానంరెడ్డి సుహాసినిరెడ్డిని రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలుగా నియమించారు. జమ్మలమడుగు పట్టణానికి చెందిన పొన్నపురెడ్డి శకుంతలరెడ్డిని రాష్ట్ర కార్యవర్గ



సభ్యురాలుగా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు నరేష్



కుమార్ రెడ్డి తమను గుర్తించి పదవులు ఇచ్చినందుకు రెడ్డి సంఘంను రాష్ట్రంలో బలోపేతం చేసి పేదరెడ్లకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## వృత్తి విద్యా కోర్సులతో యువతకు ఉపాధి అవకాశాలు



**గుంతకల్ - సూర్య వాస్తవం:** వృత్తి విద్య కోర్సులతో ఉపాధి అవకాశాలు లభిస్తాయని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న అన్నారు.మంగళవారం శిక్షణ సంస్థ లో శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రాక్టికల్స్ థియరీ పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షా పత్రాలను గుత్తి బ్రాంచి డైరెక్టర్ అరుణ్ కుమార్ విడుదల చేశారు.ప్రాక్టికల్స్ పరీక్షలు మరియు థియరీ పరీక్షలు సజావుగా సాగినట్లు జరిగినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## టీఈపీ కార్యకర్తకు నివాళులు



**డోన్- సూర్య వాస్తవం:** డోన్ మండలం, చిన్నమల్కాపురం గ్రామానికి చెందిన హెూటల్ కాజా అనారోగ్యం కారణంగా మరణించడంతో గౌరవనీయులు డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కాజా గారి భౌతిక కాయాన్నికి నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# సాగునీటి వనరుల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించండి



**రాయదుర్గం టౌన్ – సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లాలో కనీస వ్యవసాయం సాగు కావాలంటే 30% భూమికి సాగునీరు వనరులు అవసరమని అందులో భాగంగానే ఈ నెలలో జరుగు రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల శాసనసభ్యులు చొరవ తీసుకొని సాగునీటి వనరుల అభివృద్ధికి, తుంగభద్ర ఎగువ కాలువ ఆధునికరణ పనులు పూర్తి చేయడానికి, హంద్రీనీవా కాలువ పదివేల క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేయడానికి అవసరమైన నిధులను ఈ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించే విధంగా చొరవ తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి. మల్లికార్జున విజ్ఞప్తి చేశారు. మంగళవారం సిపిఎం బృందంతో కలిసి రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు గారికి సాగునీటి వనరుల అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని అందజేయడానికి వెళ్లడం జరిగింది అయితే ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో ఎమ్మెల్యే గారి పిఏ సురేష్ కి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, అంతులేని నిర్లక్ష్యానికి గురవుతున్న తుంగభద్ర ఎగువ కాలువ ఆధునీకరణ పనులను తక్షణమే పూర్తి చేయాలని, తుంగభద్ర డ్యాంకు కొత్త గేట్లు ఏర్పాటు చేయాలని,తుంగభద్ర డ్యామ్ కు కొత్త గేట్లు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని కర్ణాటక ప్రభుత్వంతో చర్చలు జరపాలని, హంద్రీనీవా పంట కాలువల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, ఉంతకల్లు జలాశయ నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించి పూర్తి చేయాలని, బీటీ ప్రాజెక్టుకు జీడిపల్లి నుంచి మొదలుపెట్టిన ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించాలని, బీటీ ప్రాజెక్టు ఆయకట్టుతోపాటు కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గం అదనంగా సాగునీరు అందిస్తూ పరిసర గ్రామాలకు తాగునీరు అందించడానికి తోడ్పడే ఎత్తిపోతల పనులను వెంటనే చేపట్టాలని, రైతు సామూహిక బిందు సేద్య పథకాలను పూర్తిచేయాలని, చెరువులు, కుంటలను నీటిపారుదల కాలువలతో అనుసంధానం చేయాలని, చెరువుల మరమ్మతులకు ప్రణాళిక ప్రకటించి అందుకు అవసరమైన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని, ఉమ్మడి జిల్లాలో తాగునీటి పథకాల సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా ఈ పథకాలను సకాలంలో పూర్తి చేయడానికి అవసరమైన శాశ్వత చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే గారికి విజ్ఞప్తి చేస్తూ, జిల్లాలో నీటి వనరుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన నిధులను రానున్న రాష్ట్ర బడ్జెట్లో కేటాయించేటట్లు ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎన్. నాగరాజు, ప్రాంతీయ కమిటీ సభ్యులు మధు, తిమ్మరాజు, రమేష్, హనుమంతు, అంజి, తిప్పేస్వామి, రామంజి, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 13 మంది పేకాట రాయుళ్ల అరెస్టు



**రాయదుర్గం – సూర్య వాస్తవం:** జిల్లా ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పలు గ్రామాలలో సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్సై వివరాలు ఇలా... మండల పరిధిలోని డి హీరేహాళ్ పట్టణం లో పేకాట ఆడుతున్న 13 మందిని, వారి నుండి 26 వేల వంద రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరమణ మాట్లాడుతూ.. మండల పరిధిలోని పలు గ్రామాలలో మట్కా పేకాట గంజాయి బెట్టింగ్ బెల్ట్ షాపులు నిర్వహిస్తే అసాంఘిక కార్యకలాపాలు చేస్తే వారిపై ఉక్కు పాదం మోపుతామని సీఐ వెంకటరమణ తెలిపారు. పక్కనే ఉన్న కర్ణాటక రాష్ట్రం నుండి అక్రమంగా మద్యం తరలించిన, పేకాట జూదం ఇలాంటివి నిర్వహించిన వారికి కఠిన చర్యలు తప్పు అని ఆయన హెచ్చరించారు అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యక్తులను పోలీస్ వారికి సమాచారం ఇచ్చిన వారి వివరాలను గొప్పంగా ఉంచుతామని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

# నోరు అదుపులో పెట్టుకో అప్పలరాజు



**పలాస – సూర్య వాస్తవం:** బుధవారం పలాస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు మాట్లాడుతూ శాంతి భద్రతల గురించి అప్పలరాజు మాట్లాడటం గర్హనీయం కాదని, గతంలో వారు చేసిన ఘాతకాలు ఎన్నో ఉన్నాయని దానికి ప్రత్యేక నిదర్శనం లక్కోజ్ వినోద్ కుమార్ అనే వ్యక్తిని అర్ధరాత్రి కొట్టించి, సారాయికేసు అతనిపై మోపి భయభ్రాంతులను చేయడమే అని అన్నారు. తెలుగుదేశం నాయకుల మీద గత ఐదు సంవత్సరాలలో వారి అధికార బలాన్ని ఉపయోగించి అధికార దుర్వినియోగం చేసి అన్యాయంగా కేసులు బనాయించి ఇప్పుడు అవాక్కులు, చవాక్కులు పేలడం సమంజసం కాదని నోరు అదుపులో పెట్టుకోమని అన్నారు. అలాగే వైసీపీ పార్టీ మాజీ మంత్రి అప్పలరాజు శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు అన్నారు. 2019 నుండి 2024 సంవత్సర మధ్యకాలంలో సుమారు 10 కేసుల వరకు అక్రమంగా పెట్టారని అంతకుముందు వరకు తనపై ఒక్క కేసు కూడా లేదని అన్నారు. పట్టణంలో ఉండే వ్యాపారస్తులను భయపెట్టి, కొండలను బోడిగుండు చేసి మీరు అసత్య ప్రచారం చేయడం సరికాదని, అందుకే మీకు ఈ సంవత్సరం ఎన్నికలలో సుమారు 40,000 ఓట్లతో ఓడించి ప్రజలు సరైన న్యాయం చూపెట్టారని అన్నారు. ఇకనైనా హుందా రాజకీయాలు చేయాలని, ప్రజలకు మేలు చేసే పనులలో తమకు తోడ్పడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వజ్జ బాబూరావు, బడ్డ నాగరాజు, గాలి కృష్ణారావు, సప్ప నవీన్, అంబటి కృష్ణమూర్తి తదితర నాయకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



**తిరుపతి – సూర్య వాస్తవం:** నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళలు పుట్టల వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అందులో భాగంగా తిరుపతి అన్నమాచార్య కళామందిరం ఆవరణలో ఉన్న పుట్ట వద్ద ఉదయం మహిళలు పెద్ద సంఖ్యలో చేరుకొని పుట్టకు పూజ చేశారు. అనంతరం పాలు గుడ్లు పుట్టలో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారం పాములకు విశిష్ట స్థానం ఉందని గుర్తు చేశారు. ముఖ్యంగా దేవలోకం, భూలోకం నాగలోకం అని మూడు లోకాలు ఉన్నాయని మానవులు దేవుళ్ళను పూజించినట్లే పాములను సైతం పూజిస్తారని గుర్తు చేశారు. ఈ నాగుల చవితిని దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్దశి నాడు జరుపుకోవడం శ్రేష్టమన్నారు. పుట్టకు పూజ చేయడం వలన ఈతి బాధల తొలగి సుఖాలు లభిస్తాయని విశ్వాసం ఉందన్నారు. నాగ దోషాలు తొలగిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు జయలక్ష్మి, అపర్ణ, ధనలక్ష్మి, జ్యోతి, ప్రశాంతి, రాజు, సుభద్ర, రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్, రిటైర్డ్ టీటీడీ ఏఈఓ ఎన్ శివారెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, మధు, రవి తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు చెల్లించండి




**డోన్- సూర్య వాస్తవం:** డోన్ 104 ఉద్యోగులు గత 3 నెలల నుండి జీతాలు అందక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఏపిజిఈఏ డోన్ తాలూకా అధ్యక్షులు కే చంద్ర బాబు కు మెమొరాండం అందజేశారు. వారికి వెంటనే పెండింగ్ లో వున్నా జీతాలు చెల్లించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించి వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కేటాయించి ప్రభుత్వ మే నిర్వహించాలని కోరారు. అలాగే ఇటీవల హెల్త్ డిపార్ట్ ఉద్యోగులకు ఫర్స్ ను జీతాలతో లింక్ పెట్టడాన్ని తప్పు పట్టారు. ఫర్స్ లో చాలా లోపాలు వున్నాయని దాని ప్రకారమే జీతాలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం పట్ల ఉద్యోగుల్లో భయభ్రాంతులకు గురవుతున్నారని దానిని తొలగించాలని డిమాండ్ చేశారు.

# చెరువు మరమ్మతులు వెంటనే చేయిస్తాం



**డోన్ – సూర్య వాస్తవం:** ఎన్నికల ప్రచార సమయంలో జలదుర్గం గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం డోన్ ఎమ్మెల్యే గా గెలిచిన అతి తక్కువ సమయంలోనే చెరువు మరమ్మాత్థులు, లీకేజీ పనుల గురించి అధికారులతో సమీక్షిస్తున్న రైతు భాందవుడు డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# టీడీపీ సభ్యత్వంలో దూసుకుపోతున్న నాయకులు



**పామిడి – సూర్య వాస్తవం:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తల కుటుంబానికి భరోసా రూ.100 రుసుముతో సభ్యత్వ నమోదు చేసుకోవాలని,పామిడి పట్టణ టిడిపి ఆధ్వర్యంలో 13 వ, 14, 8 వార్డు సభ్యత్వం నమోదు కార్యక్రమం పాల్గొని ప్రమాదవశాత్తు మరణించిన వారికీ బీమా సహాయం 2 లక్షల ఉండేదని ప్రస్తుతం 5 లక్షలకు పెంచారని మీ కుటుంబలకు భద్రత ఉంటుందని వెల్లడించారు. మరణించిన వారికి మట్టి ఖర్చులకోసం తక్షణ సహాయంగా 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, కుటుంబ పెద్దను కోల్పోయిన పిల్లల కోసం ఉన్నత చదువులు అందిస్తుందని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు సభ్యత్వ నమోదును చేయించడం జరిగింది. ఈ కార్యక్రమం బొల్లి శ్రీనివాస్ రెడ్డి, బొమ్మ మోహన్ కృష్ణ, తేల్ భాష, కుమార్, శిక్షావలి, రఘునాథ్ రెడ్డి, వెంకటేష్ చౌదరి చిరంజీవి వెంకట్ రెడ్డి వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ సంస్థ నూతన కార్యవర్గం ఎన్నిక



**అనంతపురం – సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ సంస్థ నూతన కార్యవర్గం ఎన్నిక కార్యక్రమం మంగళవారం నాడు ఎన్నిక జరిగింది. అనంతరం సత్రసాల మంజునాథ్ ను 2024 – 26 గాను ఈ సి మెంబర్ గ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ.. ఎంతో మంది పేద ఆర్యవైశు ్యలకు అండదండగా ఉంటూ నేడు దిన దిన అభివృద్ధి చెందుతూ.. ప్రపంచ వ్యాప్తిగా అభివృద్ధి చెందుతూ ప్రపంచంలో ఉన్న ఆర్య వైశ్యులందరిని ఒక్కటిగా చేసే విధంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. ఈ సంద్భంగా ఆర్య వైశ్య గ్లోబల్ అధ్యక్షుడు టిజి వెంకటేష్, చిన్నీ రామ సత్య నారాయణ, రాష్ట్ర పొలిటికల్ ఛైర్మన్ కోట సత్యం కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కరువు నివారణకు గ్రామ సభలు



**నార్పల – సూర్య వాస్తవం:** మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో కరవు నివారణ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గంగావతి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఖరీఫ్ 2024వ సంవత్సరమునకు నార్పల మండలమును అత్యంత కరవు మండలముగా ప్రకటించి ఉన్నారరని. నేటి నుంచి మండలం వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు నిర్వహిస్తున్న రాన్నారు. గ్రామసభలో ఉపాధి హామీ పథకము సంబంధించి కరవు నివారణకు చేపట్టబోవు పనులు, కూలీల వలస నివారణ చర్యలు చేపట్టుటకు తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించడం, అదేవిధంగా పనులు గుర్తించడం జరుగు తుందన్నరు. ఈ గ్రామ సభ లలో సర్పంచు లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు, ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది పాల్గొనాలనీ ఎంపీడీఓ గంగావతి తెలిపారు.

# హోంమంత్రిని కలిసిన మాజీ ఎమ్మెల్యే



**పామిడి – సూర్య వాస్తవం:** అనంతపురం మంగళవారం రోజున ఆంధ్రప్రదేశ్ హెూంశాఖ మంత్రివర్యులు వంగలపూడి అనిత మంత్రి హెూదాలో మొట్టమొదటిసారిగా అనంతపురం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా గుంతకల్లు మాజీ శాసనసభ్యులు, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ మంత్రివర్యులు అనిత గారికి పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమం లో గుత్తి మండలం మాజీ ఎంపీపీ వీరభద్రయ్య, టీడీపీ నాయకులు రంగా తదితరులు పాల్గొన్నారు.

# స్వాములకు అన్నదానానికి దాతలు ముందుకు రావాలి



**పత్తికొండ – సూర్య వాస్తవం:** సృష్టిలో అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పత్తికొండ పట్టణంలో మాలధారణ భక్తులకు 19 వ తేదిన అయ్యప్ప, గణపతి, నవగ్రహ, సుబ్రమణ్య స్వామి, అమ్మవారి హెూమ పూజ అనంతరం అన్నదానం కార్యక్రమనికి దాతలు ముందుకు రావాలని. ప్రత్యేక పూజలు నిర్వహించి మాలాధారులకు అన్నప్రసాదాలను సమర్పించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# ఖాజాకు నివాళులు



**డోన్ – సూర్య వాస్తవం:** డోన్ మండలం, చిన్నమల్కాపురం గ్రామానికి చెందిన హెూటల్ ఖాజా మరణించిన విషయం తెలుసుకున్న యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి భౌతిక కాయాన్నికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అమానవీయ సంఘటనలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది

### - చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు




**చిత్తూరు – సూర్యా వాస్తవం:** రాష్ట్రంలో జరుగుతున్న అమానవీయ సంఘటనలపై ఏపీ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించిందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. చిత్తూరు పార్లమెంటులో తాజాగా జరుగుతున్న హత్యలు, అత్యాచారాల పై మంగళవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., చిత్తూరు కలెక్టర్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆధునిక ప్రపంచంలో రోజురోజుకూ హత్యలు, అత్యాచారాలు మితిమీరుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారుల పై జరుగుతున్న అఘాయిత్యాల నేపథ్యంలో పౌర సమాజం, తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేస్తున్నా.., ఏదో మూల జరిగే నేరాలు, ఘోరాలు ఆంధ్రప్రదేశ్లో అలజడని సృష్టిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ సంఘటనల పై కలత చెందిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రభుత్వాన్ని గైడ్ చేశారు. వడమాల పేటలో జరిగిన హత్య, అత్యాచార ఘటనకు సంబంధించి, తిరుపతి అర్బన్ పోలీస్ శాఖ వ్యవహరించిన తీరు అభినందనీయం అన్నారు. చిత్తూరు పార్లమెంటు పరిధిలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయని చిత్తూరు ఎంపీ తెలియజేశారు. సమాజంలో అమానవీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరుకూడా బాధ్యతగా వ్యవహరించినప్పుడే, సాన్విక లాంటి చిన్నారులు ఘోర అఘాయిత్యాలకు బలి కారన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని ఆయన సూచించారు. చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుతో పాటు చిత్తూరు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు సునీల్, టీడీపీ యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ తిరుమలయ్య తదితరులు ఉన్నారు.

## భూ సమస్య పరిష్కారం కాలేదని ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య



**బి. కొత్తకోట – సూర్య వాస్తవం:** తన దాయాదుల నుండి భూ సమస్య పరిష్కారం కాలేదని మనస్థాపం చెంది ఓ ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన బి. కొత్తకోట మండలంలో చోటుచేసుకుంది. బి. కొత్తకోట పట్టణం బాలాజీ నగర్ కు చెందిన పూల ఆదినారాయణ (49) పుంగనూరు ఆర్టీసీ డిపో నందు డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఈయనకు తనకు దాయాదులకు భూముల తగాదాలు ఉండి కోర్టునాశ్రయించారు. తన భూమి సమస్య తీరలేదని ఆదినారాయణ తరచూ బాధపడేవాడు. ఈ కోవలో మంగళవారం ఆదినారాయణ తన భూమి సమస్య పరిష్కారం కాలేదని తీవ్రమనస్థాపం చెంది తన కుమారుడు తరుణ్ కు ఫోన్ చేసి నా ఆరోగ్యం బాగాలేదని డ్రైవర్ డ్యూటీ చేయడానికి శరీరం సహకరించలేదని చెప్పుకొని బాధపడ్డాడు. కోర్టులో ఉన్న భూ సమస్య పరిష్కారం అయి ఉంటే మన సమస్యలు తీరేవని తన ఆవేదనను కుమారుడు తరుణ్ కు ఫోన్ లో చెప్పి బాధపడి మన ఊరికి వెళుతున్నానని చెప్పాడు. అనంతరం ఇంటి నుండి 5:30 గంటల ప్రాంతంలో జనుపువారి పల్లి వద్ద అతని పొలం వద్ద చింత చెట్టు కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదినారాయణ మృతి తో ఆ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించింది.

## ఎగువ గూళూరులో అభివృద్ధి పనులు చేపట్టాలి



**పుత్తూరు-సూర్య వాస్తవం:** ఎగువ గూళూరు గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని వైసీపీ సీనియర్ నాయకులు గూళూరు కరుణ డిమాండు చేశారు. మంగళవారం ఈ మేరకు పంచాయతీ కార్యదర్శికి, సర్పంచి బొబ్బిలి అలియాస్ వెంకటేశులుకు వినతిపత్రం అందించారు. స్పందించిన అధికారులు వెంటనే గ్రామానికి చేరుకుని చేపట్టాల్సిన పనుల వివరాలను గ్రామస్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఇచ్చిన హామీలన్నీ కచ్చితంగా నెరవేరుస్తారని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో శివయ్య, కళ్యాణ్, సుమన్,దాము,పుష్పరాజ్, జైకుమార్, హేమంత్, ప్రదీప్, రాజశేఖర్, శశికుమార్, సుధాకర్, శ్రీనివాసులు, నవీన్, మంగపతీ, రాకేష్, చిట్టిబాబు, అనూష్,హేమాద్రి, లవకుమార్,విశాల్, ప్రేమ్ కుమార్, గూళూరు సుబ్బమ్మ, జైల, చిత్రమ్మ, గీత, తులసిబాబు, అభిషేక్, గోవర్ధన్, సూరి, నరేంద్ర, అరుల్ తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# టీడీపీలో చేరిన కుప్పం మున్సిపల్ చైర్మన్



అమరావతి, కుప్పం – సూర్య వాస్తవం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కుప్పం నియోజకవర్గంలో వైసిపికి రాజకీయ పరంగా ఎదురు దెబ్బలు తగులుతూనే ఉన్నాయి పార్టీని ముందుండి నడిపించాల్సిన నాయకుడు తమకు కనిపించడం లేదని ఆ పార్టీ కార్యకర్తలు స్వయంగా గోడ పత్రికలు అతికిస్తుంటే మరో వైపు ఆ పార్టీలోని సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. ఆ పార్టీని బలోపేతం చేస్తామంటూ చంద్రబాబు నాయకత్వంలో నడుస్తామని బాహాటంగానే ప్రకటిస్తున్నారు. ఇంత చేసినా వైసీపీ నాయకులు దీనిపైన ఎలాంటి ఖండన చేయకపోవడంతో ఆ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు మీమాంసలో పడ్డారు. ఇదిలా ఉండగా కుప్పం నియోజకవర్గంలో వైసీపీకి వెన్నుదన్నుగా ఉంటూ మున్సిపాలిటీలో తనదైన శైలిలో రాజకీయం చేసిన కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ మంగళవారం టీడీపీలో చేరారు. ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి సుధీర్ టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువా కప్పి సుధీర్ ను చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీకి, మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్ పదవులకు రాజీనామా చేసిన అనంతరం సుధీర్ టీడీపీలో చేరారు. చంద్రబాబుతోనే కుప్పం సమగ్ర అభివృద్ధి సాధ్యమని తామంతా నమ్ముతున్నామని సుధీర్ అన్నారు. సీఎం చంద్రబాబుతో కలిసి నడిచేందుకే అన్ని పదవులకు రాజీనామా చేశానని సుధీర్ తెలిపారు. చంద్రబాబు సైతం సుధీర్ ను నాయకులతో కలిసి సమన్వయం చేసుకొని పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. సుధీర్ తెలుగుదేశం పార్టీలో చేరడం కార్యకర్తలకు నాయకులకు కుప్పం నియోజకవర్గం లోని కార్యకర్తలకు మరింత బలాన్ని చేకూర్చిందని చంద్రబాబు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని కుప్పంలో లేకుండా చేయడం కోసం ఆ పార్టీలో ఉన్న నాయకులే కృషి చేస్తున్నట్లు పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ నాయకుడు అన్నారు. కుప్పం నియోజకవర్గంలో ఇకపై అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందేలా అహర్నిశలు కృషి చేస్తామని డాక్టర్ సుధీర్ చంద్రబాబుకు చెప్పారు మున్సిపల్ చైర్మన్ సుధీర్ తో పాటు నియోజకవర్గంలోని పలువురు వైసిపినేతలు మంగళవారం ఉండవల్లి లోని చంద్రబాబు నివాసంలో ఆయన సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పంచుకుని కండువా కప్పుకున్నారు.

## ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను

# బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టండి

### - జిల్లా కలెక్టర్





**చిత్తూరు – సూర్యా వాస్తవం:** జిల్లాలో గల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు జాయింట్ వర్కింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, ఛైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గల 3,60,000 మంది రైతులలో 1.90 లక్షల మంది మాత్రమే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో సభ్యత్వం కలిగి ఉన్నారని, రైతులు వారికి అవసరమైన ఎరువులు విత్తనాలు, సంబంధిత సామాగ్రి కి సంబంధించి సంఘాల ద్వారా రుణాలు పొందుతున్నారని, ఈ సంఘాల ద్వారా బహుళార్థక సేవలను అందించేందుకు కృషి చేయాలని రైతులకు సంబంధించిన అంశాలతో పాటు ఇతరత్రా వ్యాపారాలు నిర్వహించేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని నాబార్డు ద్వారా పొందే వెసులుబాటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నాబార్డ్ నిధులతో నిర్మించిన గోడౌన్ లను నిరుపయోగంగా కాకుండా వ్యవసాయ అనుబంధ శాఖలకు మరియు ఐసిడిఎస్, హౌసింగ్ శాఖలకు అవసరమైన సామగ్రిని భద్రపరచుకునేందుకు వినియోగించుకునేలా సంబంధిత అధికారులతో చర్చించాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, జిల్లా కో–ఆపరేటివ్ ఆఫీసర్ నాగవల్లి, నాబార్డు ఏ జిఎం సునీల్, డిసిసిబి సీఈఓ మనోహర్ గౌడ్, వ్యవసాయ పశుసంవర్ధక శాఖల అధికారులు మురళీకృష్ణ, డాక్టర్ ప్రభాకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరును జయప్రదం చేయండి




**చిత్తూరు – సూర్యా వాస్తవం:** ప్రజా సమస్యలపై జిల్లాలో 8 నుండి14 వరకు జరిగే ప్రజా పోరు కార్యక్రమం ను జయప్రదం చేయాలని మంగళవారం చిత్తూరు లో జరిగిన సిపిఎం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రజా సమస్యలపై ప్రజా పోరు పేరుతో గ్రామాల్లో విస్తృతంగా సర్వే చేసి సమస్యలపై సచివాలయాల దగ్గర తాహసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే సిపిఎం జిల్లా అభివృద్ధికి ఉపయోగపడే సమస్యలను గుర్తించామని జిల్లా కేంద్రంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, పేదల భూములకు రక్షణ కల్పించాలని, యానాదులు భూములు కబ్జా కాకుండా కాపాడాలని, బోయకొండ బాధితుల సమస్యలు పరిష్కరించాలని, నగిరి పవర్లూమ్ కార్మికులకు తమిళనాడు తరహాలో 500 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, ఉపాదా మీ కూలీలకు సక్రమంగా వేతనాలు ఇచ్చి పనులు ఇవ్వాలని, రెవెన్యూ సర్వేలు అన్ని గ్రామాల్లో చేపట్టాలని, చిత్తూరు గుడియాత్తం అంతరాష్ట్ర రహదారి రోడ్డును వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. ఇవే కాకుండా రేపు సర్వే సందర్భంగా వచ్చిన సమస్యలపై ఎప్పటికప్పుడు అధికారులు దృష్టికి తీసుకొస్తామని వాటిపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కోసం 14 న అన్ని తాహసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజా సమస్యల కోసం జరిగే ఈ ప్రజాపోరులో జిల్లాలోని ప్రజానీకం అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంకు జిల్లా నాయకులు ఓబుల్ రాజు అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా, భువనేశ్వరి, షకీలా తదితరులు పాల్గొన్నారు.

# 'పొలం పిలుస్తోంది'లో రైతులకు అవగాహన




**తవణంపల్లి – సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా తవణంపల్లి మండలంలో మంగళవారం దిగువ మాఘం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా వ్యవసాయాధికారి జె. మురళీ కృష్ణ మాట్లాడుతూ వరి లో నారుమడి యాజమాన్య పద్ధతులు, ఎరువుల యాజమాన్యం, కాలి బాటలు తీయడం వల్ల ప్రయోజనాలు, జనుము,జీలుగా విత్తనాలు వేసుకొని కలియ దున్నడం వల్ల కలుగు లాభాలను వివరించడం జరిగింది. భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులు వాడడం వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా ప్రజల ఆరోగ్యం భూమి ఆరోగ్యం కూడా కాపాడుకోవచ్చని చెప్పడం జరిగింది. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువుల వాడకం గురించి అవగాహన కల్పించడం జరిగింది. చిత్తూరు డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు డి. ఉమా మాట్లాడుతూ నత్రజని ఎరువుల వాడకం తగ్గించుకోవాలని సేంద్రియ ఎరువులు ఎక్కువగా వాడాలని సూచించడం జరిగింది. పశు వైద్య అధికారిని శ్రీమతి లావణ్య మాట్లాడుతూ పశువుల లో వచ్చు రోగాలు వాటి నివారణ చర్యలు గురించి వివరించడం జరిగింది. ఉద్యాన అధికారిని సాగరిక మాట్లాడుతూ ఉద్యానశాఖ లో వివిధ రకాల పథకాల గురించి వివరించడం జరిగింది. పట్టు పరిశ్రమ శాఖ అధికారి ఆర్ముగం మాట్లాడుతూ వారి శాఖలో అమలవుతున్న పథకాలు, రాయితీలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్య క్రమంలో మండల వ్యసాయాధికారి జి. ప్రవీణ్, మార్కెటింగ్ శాఖ నుండి రామమూర్తి, దిగువ మాఘం సర్పంచ్ గోపి, ఉప సర్పంచ్,ఇతర నాయకులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది కుసుమ రైతులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )